నమస్తే తెలంగాణ
వికారాబాద్
వాతావరణం
గరిష్ఠం 29.5^{0}
కనిష్ఠం 10.4^{0}
ఆదివారం 7, జనవరి 2018 ntnews.com ntvikarabad.com పేజీలు : 16



రేపు నమస్తే ముగ్గుల పోటీలు

'నమస్తే తెలంగాణ' దినపత్రిక ఆధ్వర్యంలో రేపు ఉదయం 9 : 30 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. పరిగి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్వహిస్తున్న పోటీల్లో పాల్గొనదలచిన మహిళలు ముగ్గు, రంగులతో రావాల్సి ఉంటుంది. విజేతలకు ప్రథమ (రూ.5000), ద్వితీయ (రూ.3000), తృతీయ (రూ.2000) నగదు బహుమతి అందించనున్నారు. మరో 5 మందికి కన్సోలేషన్ బహుమతులు ఉంటాయి.

- వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ



పరిగిలో నిర్వహించిన కార్యక్రమంలో కల్యాణలక్ష్మి చెక్కులను అందిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

సంక్షేమ పథకాలు
దేశానికి ఆదర్శం

- వ్యవసాయానికి నిరంతర ఉచిత కరెంటు చారిత్రాత్మకం
- ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- జిల్లాలో రూ.480కోట్లతో 1,260 చెరువుల పునరుద్ధరణ
- పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తా..
- వేగంగా మిషన్ భగీరథ పనులు
- అభివృద్ధికి నా వంతుగా నిధుల కేటాయింపు
- పూడూరు మండలంలో నేవీ రాడార్ వ్యవస్థ ఏర్పాటుపై సర్వే
- రవాణా శాఖ మంత్రి పి. మహేందర్‌రెడ్డి
- పరిగి ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ పనులకు, మండల పరిధిలోని మిట్టకోడూర్ పెద్ద చెరువు పనులకు శంకుస్థాపన
- మార్కెట్‌యార్డులో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి

9



హైటెక్..పోలీస్

జిల్లా పోలీస్ యంత్రాంగం హైటెక్ టెక్నాలజీపై దృష్టి సారించింది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త మార్పులకు శ్రీకారం చుట్టింది. కేసులను త్వరగా ఛేదించేందుకు, ప్రజలకు మెరుగైన సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే హైదరాబాద్ జంట కమినషరేట్ల పరిధిలో నూతన టెక్నాలజీతో సత్ఫలితాలు సాధిస్తున్న దృష్ట్యా ఇక జిల్లాలోనూ కొత్తగా సైబర్ ల్యాబ్ ఏర్పాటు చేసి, ఎస్పీ కార్యాలయం నుంచే సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తారు. అంతేకాకుండా నేరస్తుల పూర్తి వివరాలతో కూడిన మొబైల్ యాప్, బ్లూకోట్స్ వాహనాలకు జీపీఎస్ విధానం లాంటివి అమలు చేస్తారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ కార్యాలయంలోని ఓ బ్లాక్‌లో సైబర్ క్రైం ల్యాబ్ నెలకొల్పేందుకు అంతా సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే టెక్నాలజీ ఉపయోగానికి కొంతమంది సిబ్బందికి శిక్షణ ఇప్పించగా, మిగతా వారికి కూడా పూర్తిస్థాయిలో శిక్షణనిస్తారు. ఇక విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే సిబ్బందిపై కూడా నిఘా పెట్టి చర్యలు తీసుకుంటారు. ప్రతిరోజు అన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలతో నేరాలు అరికట్టడం, కేసుల పరిష్కారం తదితర అంశాలపై సెట్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. పోలీసులను ఆశ్రయించే ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను త్వరగా పరిష్కరించేందుకు అందుబాటులోకి తెస్తున్నట్లు ఎస్పీ అన్నపూర్ణ తెలిపారు. కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు టెక్నాలజీ ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు.

- వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ

- జిల్లా పోలీస్ శాఖలో పెరగనున్న టెక్నాలజీ సేవలు
- త్వరలో అందుబాటులోకి సైబర్ ల్యాబ్
- నేరస్తుల పూర్తి వివరాలతో కూడిన యాప్
- బ్లూకోట్స్ వాహనాలకు జీపీఎస్ విధానం
- క్లూస్ టీం ఆధునికీకరణపై దృష్టి
- నిర్లక్ష్యం వహించే సిబ్బందికి చెక్
- ప్రజలకు మెరుగైన సేవలే ప్రధాన లక్ష్యం
- ఎస్పీ అన్నపూర్ణ

2



ధారూరు మండలంలో నిర్వహించిన గ్రామోత్సవ్ కార్యక్రమంలో సంప్రదాయ పంటల ధాన్యాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్

సేంద్రియ సాగును జిల్లా అంతటా విస్తరించాలి

- అంతరించిపోతున్న సంప్రదాయ పంటల పునరుద్ధరణకు రోటరీ క్లబ్ కృషి అభినందనీయం
- రైతులకు అవగాహన కల్పించి ఆర్గానిక్ సాగు వైపు మరింతగా ప్రోత్సహించాలి
- కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్

16

హైటెక్.. పోలీస్

- ❒ జిల్లా పోలీస్ శాఖలో పెరగనున్న టెక్నాలజీ సేవలు
- ❒ త్వరలో అందుబాటులోకి సైబర్ ల్యాబ్
- ❒ నేరస్తుల పూర్తి వివరాలతో కూడిన యాప్
- ❒ బ్లూకోట్స్ వాహనాలకు జీపీఎస్ విధానం
- ❒ క్లూస్ టీం ఆధునికీకరణపై దృష్టి
- ❒ నిర్లక్ష్యం వహించే సిబ్బందికి చెక్
- ❒ ప్రజలకు మెరుగైన సేవలే ప్రధాన లక్ష్యం
- ❒ ఎస్పీ అన్నపూర్ణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ: పోలీస్ శాఖలో నూతన శకం మొదలైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉన్నత స్థాయి అధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు వేతనాలను భారీగా పెంచడంతోపాటు పోలీస్ శాఖలో వినూత్న మార్పులకు భారీగా నిధులను కేటాయించారు. ప్రధానంగా పోలీస్ శాఖలో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు మెరుగుపర్చేందుకు పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధితోపాటు పలు జిల్లాల్లో టెక్నాలజీతో కూడిన సేవలు మెరుగవగా దీనిలో భాగంగానే జిల్లాలో కొత్తగా సైబర్ ల్యాబ్, ఎస్పీ కార్యాలయం నుంచే సీసీ కెమెరాల ద్వారా భద్రత పర్యవేక్షణ, నేరస్తుల పూర్తి వివరాలతో కూడిన మొబైల్ యాప్, బ్లూకోట్స్ వాహనాలకు జీపీఎస్ విధానం అమలుచేయడం తదితర కార్యక్రమాలు త్వరలో జిల్లాలో అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా వీలైనంత త్వరితగతిన ప్రజలకు సేవలందించడంతోపాటు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే పోలీస్ సిబ్బందికి ఇకపై పూర్తిగా చెక్ పెట్టేందుకుగాను పోలీస్ శాఖలో సాంకేతిక పరిజ్ఞానంతోకూడిన కొత్త మార్పులకు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు శ్రీకారం చుట్టారు. ఏదేమైనప్పటికీ ఇకపై నేరస్తులు నేరాలు చేసేందుకు జంకే విధంగా పోలీస్ యంత్రాంగం కొంగొత్త మార్పులను అందుబాటులోకి తీసుకువస్తున్నది.

ప్రస్తుతం ఇంటర్‌నెట్ వినియోగించే వారి సంఖ్య పెరిగింది. ఫోన్ల ధరలు తగ్గడం, తక్కువ డబ్బుకే ఇంటర్‌నెట్ సౌకర్యంలాంటి ఆఫర్లతో ప్రతీ ఒక్కరూ మొబైల్‌తోపాటు ఇంటర్‌నెట్ సేవలను వినియోగించుకుంటున్నారు. అయితే ఇంటర్‌నెట్ వినియోగం పెరగడం అభివృద్ధికి నాంది అని చెప్పుకోవచ్చు కానీ కొందరు ఆకతాయిలు ఇంటర్‌నెట్‌ను వినియోగించుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. ఏదో ఒక బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామంటూ తెలిపి,..మీ బ్యాంకు ఖాతాకు సంబంధించిన వివరాలను తెలపాలని కోరడం, పూర్తి వివరాలను తెలుసుకొని సదరు వ్యక్తి బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బును లూటీ చేయడంలాంటి నేరాలతోపాటు ఇతర సైబర్ నేరాలు ప్రస్తుతం అధికమయ్యాయి. అయితే సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న దృష్ట్యా జిల్లాలోనూ సైబర్ క్రైం ల్యాబ్‌ను ఏర్పాటు చేసేందుకు అంతా సిద్ధం చేస్తున్నారు. సైబర్ క్రైం ల్యాబ్ ఏర్పాటుకుగాను జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఓ బ్లాక్‌లో ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా సైబర్ నేరాలకు తగిన విధంగా పోలీస్ సిబ్బందికి కూడా శిక్షణా తరగతులను కూడా త్వరలో నిర్వహించనున్నారు. అయితే కొందరు ఇప్పటికే హైదరాబాద్‌లో శిక్షణ పొందిన వారు మిగతా సిబ్బందికి సైబర్ నేరాలపై పూర్తి శిక్షణనివ్వనున్నారు.

జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు సిబ్బంది పనితీరుపై దృష్టి సారించారు. కొందరు సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న దృష్ట్యా సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టారు. కొందరు రాత్రి సమయాల్లో బ్లూ కోట్స్ వాహనాలతో గస్తీ చేయాల్సిన సిబ్బంది సంబంధిత ప్రాంతాల్లో అంతటా గస్తీ నిర్వహించకుండా ఎక్కడో ఒక చోటనే సమయం గడిపేస్తున్నారనే విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో బ్లూకోట్స్ వాహనాలకు జీపీఎస్ విధానాన్ని అమలు చేసేందుకు నిర్ణయించింది. ఇప్పటికే పలు వాహనాలకు జీపీఎస్ విధానాన్ని అమలు చేస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగం త్వరలో అన్ని బ్లూకోట్స్ వాహనాలకూ జీపీఎస్ విధానం అమలుచేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్ల పరిధిలో 18 పోలీస్ స్టేషన్లతోపాటు ఓ మహిళా పోలీస్‌స్టేషన్ ఉన్నాయి. సంబంధిత పోలీస్‌స్టేషన్ల సిబ్బంది గస్తీ నిర్వహించేందుకుగాను జిల్లావ్యాప్తంగా 39 బ్లూకోట్స్ వాహనాలు ఉన్నాయి. బ్లూకోట్స్ వాహనాల్లో ఇప్పటివరకు 19 వాహనాలకు సంబంధించి జీపీఎస్ విధానాన్ని అనుసంధానం చేశారు. అంతేకాకుండా పోలీస్ ఉన్నతాధికారుల వాహనాలకు కూడా జీపీఎస్‌ను అనుసంధానం చేశారు. బ్లూకోట్స్ వాహనాల్లో గస్తీ నిర్వహించాల్సిన సిబ్బంది ఎక్కడ వెళ్తున్నారు, ఎక్కడ వాహనాన్ని నిలుపుతున్నారనేది ఇకపై సులువుగా తెలిసిపోతుంది. అంతేకాకుండా ప్రజలు ఎవరైనా సహాయార్థం ఫోన్ చేసినట్లయితే సదరు వ్యక్తికి సమీపంలో పోలీస్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు, ఎంత సమయంలో ఘటనాస్థలానికి చేరుకుంటారు, ఆలస్యమైతే ఎందుకు ఆలస్యమైంది, ఎన్ని కిలోమీటర్లు గస్తీ నిర్వహించాల్సి ఉంటే ఎన్ని కిలోమీటర్లు నిర్వహించారు తదితర పూర్తి విషయాలు సాంకేతిక పరిజ్ఞానంతో తెలుసుకోనున్నారు.

నేరస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను సులువుగా తెలుసుకునేందుకుగాను రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు కొత్త విధానాన్ని అమలులోకి తీసుకువచ్చేందుకు నిర్ణయించారు. ఇప్పటికే సంబంధిత విధానానికి సంబంధించి అన్ని జిల్లాల పోలీస్ అధికారులను ఆదేశించారు. నేరస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి ప్రత్యేక యాప్‌లో పొందుపర్చేందుకుగాను నిర్ణయించారు. ప్రస్తుతం ఏదైనా నేరం జరిగినప్పుడు నేరస్తుల వివరాలు తెలుసుకోవాలంటే సంబంధిత స్టేషన్లలో రికార్డులను తిరిగేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికిగాను సమయం తీసుకుంటుంది. అయినప్పటికీ పూర్తి సమాచారం ఉండదు. వీటన్నింటికి చెక్ పెట్టే విధంగా నేరస్తుల పూర్తి వివరాలను త్వరగా తెలుసుకునేందుకుగాను ఆన్‌లైన్‌లో పొందుపర్చేందుకుగాను ప్రత్యేక మొబైల్ యాప్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం అన్ని జిల్లాల పోలీస్ అధికారులు నేరస్తుల పూర్తి వివరాల సేకరణలో ఉన్నారు.

జిల్లా అంతటా పక్కా నిఘా...

జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరుగకుండా శాంతియుతంగా ఉండే విధంగా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే జిల్లాలోని వికారాబాద్, పరిగి, తాండూరు, కొడంగల్ పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి డేగ కళ్లతో నిఘా పెట్టింది. అయితే ప్రస్తుతం సంబంధిత పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పర్యవేక్షణ సంబంధిత పోలీస్ స్టేషన్ సిబ్బంది పర్యవేక్షణలో కొనసాగుతున్నది. అయితే ఇకపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు కూడా పర్యవేక్షించేలా చర్యలు చేపట్టారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అంతటా సిసి కెమెరాల ద్వారా నిఘా పెట్టేందుకు ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. త్వరలో అందుబాటులోకి రానుంది. అంతేకాకుండా జిల్లా పోలీస్ అధికారి ప్రతీరోజు అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలతో నేరాలు అరికట్టడం, కేసుల పరిష్కారం తదితర అంశాలపై సెట్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. సెట్ కాన్ఫరెన్స్ కాకుండా జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి అన్ని స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలతో ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం...



పోలీసులను ఆశ్రయించే ప్రజలకు మెరుగైన సేవలందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా ఎస్పీ టీ.అన్నపూర్ణ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పెంపుతో కేసులు త్వరితగతిన పరిష్కారంతోపాటు నేరాలను నియంత్రించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. జిల్లాలో డీజీపీ మహేందర్‌రెడ్డి పర్యటనలో భాగంగా సైబర్ క్రైంల్యాబ్, బ్లూకోట్స్ వాహనాలకు జీపీఎస్, వీడియో కాన్ఫరెన్స్‌లను ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

– జిల్లా ఎస్పీ అన్నపూర్ణ

పలు పాఠశాలలను సందర్శించిన జిల్లా పర్యవేక్షణ కమిటీ

ధారూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను తెలుసుకొనేందుకు జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు జిల్లా పర్యవేక్షణ కమిటీ శనివారం ధారూరు మండల పరిధిలోని పలు పాఠశాలలను సందర్శించి పర్యవేక్షించారు. పర్యవేక్షణ కమిటీ బృందం మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలురు, బాలికలు, కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయం, జడ్పీహెచ్‌ఎస్ తరిగోపుల, కెరెళ్లి, నాగారం పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. పరిశీలనలో భాగంగా 10వతరగితి ఎఫ్‌ఏ1, ఎఫ్‌ఏ2, ఎస్‌ఏ1 ప్రగతి పత్రాలను, మూల్యాంకన పత్రాలను పరిశీలించి తగు సూచనలు, సలహాలను చేశారు. ప్రాజెక్టు పనులు, పుస్తక సమీక్షలు, విద్యార్థుల దత్తత, ప్రత్యేక తరగతుల నిర్వాహణ, త్రీఆర్స్‌ను పరిశీలించారు. 10వ తరగతిలో జిల్లాలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచుటకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షణ కమిటీ బాధ్యులు పి. చంద్రప్ప, మండల విద్యాధికారి ఎన్. బాబు సింగ్, జిల్లా సెక్టోరియల్ అధికారి జి.రవి, కమిటీ సభ్యుడు బి.అశోక్ పాల్గొన్నారు.



మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను సందర్శించి పరిశీలిస్తున్న జిల్లా పర్యవేలక్షణ కమిటీ బృందం

జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీవో



జిల్లా కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న మోమిన్‌పేట ఎంపీడీవో శైలజారెడ్డి

మోమిన్‌పేట్ : నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్‌ను మోమిన్‌పేట ఎంపీడీవో శైలజారెడ్డి శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు జిల్లా అభివృద్ధికి కలెక్టర్ చేసే ప్రతి పనిలో మండల స్థాయిలో ఎల్లవేళలా విధులు నిర్వర్తిస్తామని పేర్కొన్నట్టు ఆమె తెలిపారు.

వికారాబాద్

ntnews.com ntvikarabad.com

పల్లెలకు బస్సులు

నడుపరా..?

- కాలినడకన విద్యాలయాలకు విద్యార్థులు
- వారంలో మూడు రోజులు విద్యాలయాలకు మరో మూడు రోజులు కాళ్లు నొప్పులు, జ్వరంతో డుమ్మా
- ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం
- బస్సు సౌకర్యం లేక మధ్యలోనే చదువును నిలిపివేస్తున్న బాలికలు
- చిన్న వయస్సులోనే బాల వివాహాలు
- స్పందించని ఆర్టీసీ అధికారులు, పాలకులు

వికారాబాద్ రూరల్ : పల్లెల్లో రవాణా వ్యవస్థ రోజు రోజుకూ కనుమరుగవుతుంది. గతంలో ప్రతి పల్లెకు ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రభుత్వాలు ఎర్రబస్సులను నడిపేది. నేడు ప్రయాణికులకు ఏ బస్సు దిక్కులేకుండా పోయింది. ప్రమాదాలకు గురయ్యే ప్రైవేట్ వాహనాలపై ప్రయాణం తప్పడం లేదు. నాడు ప్రతి గ్రామంలో ప్రయాణికులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థుల సౌకర్యం కోసం గత ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సులను నడిపేవారు. ప్రస్తుతం సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న తరుణంలో పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించాల్సి అధికారులు వచ్చే బస్సులను రద్దు చేశారు. దీంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే విద్యార్థులు మాత్రం చదువులో పూర్తిగా వెనుబడుతున్నారు. విద్యార్థుల చదువు మధ్యలోనే నిలుపుదలకు మొదటి కారణం ఆర్టీసీ సిబ్బందే అని విద్యార్థుల తల్లిదండ్రులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు ప్రయోజకులు కావాలని ప్రైవేట్, ప్రభుత్వ బడుల్లో చదివిస్తే రవాణా సౌకర్యం లేక చదువులో రాణించలేకపోతున్నారు. ఈ విషయంపై ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని పాలకులను, అధికారులను వేడుకున్న ఫలితం లేకుంపోయింది. మండల పరిధిలోని పులుమద్ది, ఎర్రవల్లి, కోటాలగూడ, గెరిగెట్‌పల్లి, పులుసుమామిడి, పీరంపల్లి, ద్యాచారం అనుబంధ గ్రామమైన ఐనపూర్, బూరంతపల్లి, బురాంతపల్లితండా, మద్గుల్‌చిట్టంపల్లి అనుబంధ గ్రామమైన టేకులబీడుతండా, గుడుపల్లి గ్రామాలకు ఇది వరకు బస్సు సౌకర్యం ఉండేది. ప్రస్తుతం ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. విద్యార్థులు బస్సు సౌకర్యం లేక కాలినడకన కిలోమీటర్లు దూరం పాదయాత్ర చేస్తూ పాఠశాలలకు, కళాశాలలకు వెళ్తున్నారు. ప్రతి రోజు కాలినడకన వెళ్లడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలా వారంలో మూడు రోజులు పాఠశాలకు, కళాశాలకు వెళ్లడం మారో మూడు రోజులు కాళ్లు నొప్పులు, నడిచి జ్వరం వచ్చిందని విద్యాలయాలకు వెళ్లలేకపోతున్నారు. దీంతో బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థులు ప్రతి రోజు విద్యాలయాలకు వెళ్లేందుకు సులువుగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.

ఏ గ్రామం నుంచి ఎంత దూరం...

విద్యార్థులు చదువుకునేందుకు వెళ్లాలంటే పులుమద్ది నుంచి సదాశివపేట మెయిన్ రోడ్డు వరకు సుమారు 2 కిమీ, కోటాలగూడ నుంచి సిద్దులూరు మెయిన్ రోడ్డుకు 2 కిమీ, గుడుపల్లి నుంచి వికారాబాద్‌కు 2 కిమీ, మద్గుల్‌చిట్టంపల్లి అనుబంధ గ్రామమైన టేకులబీడు తండాకు నుంచి వికారాబాద్‌కు 3 కిమీ, ఎర్రవల్లి నుంచి వికారాబాద్‌కు 4 కిమీ, గెరగెట్‌పల్లి నుంచి వికారాబాద్ రావాలంటే సదాశివపేట రోడ్డు నుంచి ఆలంపల్లి వద్దకు కాలినడక రాక తప్పదు. పులుసుమామిడి నుంచి వికారాబాద్‌కు 1 కిమీ, బురాంతపల్లి, బురాంతపల్లి తండాల నుంచి వికారాబాద్‌కు 4 కిమీ కాలినడకన వస్తేనే విద్యాలయాలకు చేరుకుంటారు. లేకపోతే డుమ్మా కొట్టాల్సిందే. మండలంలో 21 గ్రామ పంచాతీలకు సగం గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. దీంతో విద్యార్థులు, ప్రయాణికులు వికారాబాద్ వచ్చేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు.



గెరిగెట్‌పల్లి నుంచి కాలినడకన పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులు

ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం...

గత ప్రభుత్వాలు పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించడంతో విద్యార్థులు విద్యాలయాలకు సకాలంలో చేరుకునేవారు. నేడు గ్రామాలకు బస్సులను నిలిపివేయడంతో గ్రామాల్లో ఉన్న ప్రైవేట్ వాహనాల్లో విద్యార్థులు ప్రతి రోజు ప్రయాణం చేసి విద్యాలయాలకు వెళ్తున్నారు. అయినా ప్రమాదాలు జరుగుతాయని తెలిసినా, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని విద్యార్థులు తమ చదువులను ముందుకు సాగిస్తున్నారు.

కాలినడకతో పాఠశాలలకు పంపలేక...

గ్రామాలకు బస్సు సౌకర్యం లేక బాల, బాలికలను తల్లిదండ్రులు మధ్యలోనే చదువుకు దూరం చేస్తున్న దాఖలాలు లేకపోలేదు. చదువు నిలుపుదలకు కారణం కాకుండా, ఆడపిల్లలకు బాల్య వివాహాలకు దారి తీస్తుంది. పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి గ్రామీణ విద్యార్థులు చదువును మధ్యలో మానేసిన పాపానికి తల్లిదండ్రులు చిన్న తనంలో వివాహాలు చేసి అత్తారింటికీ పంపిస్తున్నారు. దీంతో చదువులో వెనుకబడడం కాకుండా, బాల్య వివాహాలు చేసి ఆరోగ్య విషయంలో కూడా నష్టం చేసినవారుతున్నారని విద్యార్థులు అంటున్నారు. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని విద్యార్థుల తల్లిదండ్రులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాళ్లు నొప్పులు పుడుతున్నాయి...



ప్రతి రోజు పాఠశాలకు కాలినడకన రావడంతో కాళ్లకు నొప్పులు పుట్టి అనారోగ్యాలు పాలు అవుతున్నాం. వారంలో 4 రోజుల పాఠశాలకు, 2 రోజులు అనారోగ్యంతో ఇంటివద్దే ఉంటున్నాం. అధికారులు ప్రతి రోజు బస్సు సౌకర్యం కల్పిస్తే ఎలాంటి కాళ్ల నొప్పులు, జ్వరం లాంటివి రావు. దీంతో పాఠశాలకు కూడా ప్రతి రోజు వెళ్తం. ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగా విని అందరి విద్యార్థుల కంటే చదువులో ముందుంటాం.

– గౌతమ్, విద్యార్థి గెరిగెట్‌పల్లి

బస్సు సౌకర్యం కల్పించరా...



వికారాబాద్ నుంచి పల్లెలకు బస్సు సౌకర్యం లేకపోవడం దారుణం. జిల్లా కేంద్రానికి 3 కిమీ దూరంలో ఉన్న గెరిగెట్‌పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి. ప్రతి రోజు గ్రామం నుంచి ఆలంపల్లి వరకు నడువలేకపోతున్నాం. కళ్లకు బొబ్బలు పడుతున్నాయి. ఆలంపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద వాగులో నీరు నిత్యం పారడంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు, పాలకులు స్పందించి బస్సులు నడుపాలి. విద్యార్థుల కష్టాలను తీర్చాలి.

– సందీప్, విద్యార్థి ఆలంపల్లి

మరుగుదొడ్లతో రోగాలు దరి చేరవు

వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి

వికారాబాద్ రూరల్ : ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోని ఆరోగ్యవంతంగా ఉండాలని వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం గెరిగెట్‌పల్లిలో అధికారులతో కలిసి ఇంటింటా తిరిగి లబ్ధిదారులను నిర్మించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి మొత్తం మరుగుదొడ్లు 300 మంజూరు అయ్యాయని, అందులో 70శాతం నిర్మించుకున్నారని, మరో 20 శాతం నిర్మాణ దశలో ఉన్నాయని, మిగిలిన వాటిని వెంటనే నిర్మించుకోవాలన్నారు. మరుగుదొడ్లు ఉంటే ప్రజలకు ఎలాంటి రోగాలు దరి చేరవన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య, సర్పంచ్ నర్సింహులు, ఏపీవో సుధాకర్, ఐకేపీ ఏపీఎం లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శి కిషన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



మరుగుదొడ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు, పాలకులు

ఘనంగా అయ్యప్పస్వామి మహాపడి పూజ

బంట్వారం : తొరుమామిడిలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ బాలాజీ మందిరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మాలదారణ ధరించిన ఆయా గ్రామాలను నుంచి వచ్చిన స్వాములు ఈ పూజలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అయ్యప్ప నామస్మరణతో ఆలయమం మారోగింది. అనంతరం స్వాములు, భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో గురుస్వామి సుధకర్‌గౌడ్, స్వాములు పాల్గొన్నారు.



పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు

సమావేశానికి అధికారులందరూ హాజరు కావాలి

- హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలి
- ఎంపీపీ పాండురంగారెడ్డి, జడ్పీటీసీ రాంరెడ్డి
- కడ్చర్ల అంగన్‌వాడీ కేంద్రం సమస్యపై సభ్యుల అందోళన
- ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని సభ్యుల వినతి
- గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు రంగం సిద్ధం
- ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం

నవాబుపేట : సర్వసభ్య సమావేశానికి సంబంధిత అధికారులందరూ విధిగా హాజరు కావాలని ఎంపీపీ పాండురంగారెడ్డి, జడ్పీటీసీ రాంరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సర్వసభ్య సమావేశంలో డివిజన్, మండల స్థాయి అధికారులందరూ హాజరు కావాలని పలు సార్లు సూచించిన అధికారులు హాజరు కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అధికారులు హాజరైయ్యే విధంగా ఉన్నతాధికారులు చూడాలన్నారు. ఈ సమావేశంలో ముందుగా వ్యవసాయ కార్యక్రమాలపై చర్చ జరిగింది. ఎంఈవో రమేశ్ శాఖ పరంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను చదివి వినిపించారు. మండలంలో 2 భూ సార పరీక్ష కేంద్రాలు కొనసాగుతున్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పశు వైద్య కార్యక్రమాలను సంబంధిత అధికారి వివరించారు. మండలంలో 841 పశువులకు కృత్రిమ గర్భాదారణ టీకాలు చేసినట్లు తెలిపారు. అందులో 138 దూడలు జన్మించాయని, 1399 3 నట్టల నివారణకు మందులు వేసిననట్లు తెలిపారు. 50 శాతం రాయితీతో గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఆరోగ్య కార్యక్రమాలను వైద్యాధికారి వివరించారు. విద్య కార్యక్రమాలను విద్యాధికారి గోపాల్ తెలిపారు. అంగన్‌వాడీ కార్యక్రమాలపై సీడీపీవో మల్లేశ్వరమ్మ వివరించారు. అనంతరం కడ్చర్ల సర్పంచ్ నర్సమ్మ మాట్లాడుతూ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం మూతపడి ఏండ్లు గడుస్తున్న ఏం చేస్తున్నారని అధికారులను నిలదీశారు. కేంద్రంలో పిల్లలు ఉన్నప్పటికీ కార్యకర్త, ఆయా లేక మూత పడింద న్నారు.

ఈ విషయంపై స్పందించిన సీడీపీవో కార్యకర్తపై పోలీసు కేసు ఉందని ఆమె ఆచూకీ లభించడం లేదని పై అధికారులకు విషయాన్ని విన్నవించామన్నారు. డ్వాక్రా సంఘాలపై ఏపీఎం మంజులవాణి కార్యక్రమాలను వివరించారు. ఉపాధి హామీ కార్యక్రమాలపై ఏపీవో లక్ష్మి వివరించారు. కొందరు సభ్యులు స్పందించి గ్రామాల్లో నిర్మించిన మరుగుదొడ్లకు సంబంధించిన బిల్లులు చెల్లించడం లేదన్నారు. బిల్లులు త్వరగతిన అందించాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఇన్‌చార్జి ఎంపీడీవో సత్తయ్య మాట్లాడుతూ త్వరగతిన బిల్లులు అందించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను ఈవోఆర్డీ అనిత వివరించారు. సర్పంచ్‌లు కొందరు స్పందించారు. పంచాయతీలకు రావాల్సిన నిధులపై ఫ్రీజింగ్ విధించారని, దీంతో ఇక్కట్లకు గురవుతున్నామన్నారు. వెంటనే ఫ్రీజింగ్‌ను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. పౌర సరఫరా, తహసీల్దార్ కార్యాలయ కార్యక్రమాలను ఇన్‌చార్జి తహసీల్దార్ చిన్న అప్పలనాయుడు వివరించారు. కొందరు సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాల జారీలో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. స్పందించిన తహసీల్దార్ మాట్లాడుతూ ధ్రువీకరణ పత్రం జారీ చేయడంతో న్యాయపరమైన చిక్కులు ఎదురైయ్యాయన్నారు. సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. విద్యుత్ కార్యక్రమాలను ఏఈ శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. ఈ నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్ల ధ్వంసం, అపహరణపై సభ్యులు కొందరు తీవ్రంగా స్పందించారు. ట్రాన్స్‌ఫార్మర్ల అపహరణకు సంబంధించి పోలీసులకు శాఖకు ఫిర్యాదు చేయాలని, దీంతో ట్రాన్స్‌ఫార్మరు ఏర్పాటు త్వరగతిన జరుగుతుందన్నారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించిన అంశం చర్చించడానికి సంబంధించి అధికారులెవ్వరు హాజరు కాకపోవడాన్ని సభ్యులు తప్పు పట్టారు. ఈ శాఖ అధికారులు ఏనాడు హాజరు కాలేదని మండలంలో కల్తీ కల్లు రాజ్యమేలుతున్నదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిగతా అంశాలపై సాధారణ చర్చ జరిగింది. సమావేశానికి హాజరైన ఎస్ఐ నగేశ్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలకు ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో సైతం ప్రధాన కూడళ్ళ వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకోసం కసరత్తు కొనసాగుతున్నదన్నారు. ఈ విషయంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. సమావేశంలో ఉపాధ్యాక్షురాలు సుజాత, ఏఈలు, ఎక్‌మామిడి సహకార సంఘం చైర్మన్ సుభానరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాండురంగారెడ్డి

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహారలోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్‌ఎన్‌ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్‌ఎన్‌ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రాంపాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్‌ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానల్లో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్ట లక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధు కోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అద్రయ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు?
1) జాన్ ఎఫ్ కెన్నడి ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రీన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్ర ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

For Feedback... vijetha.nt@gmail.com
విజేత

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

What are the merits of road transport?

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.



K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256



INTER SPECIAL Sr. COMMERCE

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	15000	By Land	10000
Subscriptions	50000	By Building	40000
To Donations	10000	By Furniture	10000
To Legacies	5000	By Sports	5000
To Entrance	3000	material	6000
Fee	17000	By Sports	
To Life	5000	expenditure	4000
membership fee	500	By General	28000
To Sports		expenses and	
income		maintenance	
To Sundries		By Balance c/d	
To Sale of old			
newspapers	105000		105000

Additional information:

1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General expenses	1000	By Subscriptions	20000
	6000	(15000+5000)	25000
To Sports expenditure	4000	By Donations 50%	5000
			1500
To Ground expenses and maintenance	500	To Legacies 50%	
			2500
To Sports material depreciation	63500	To Life membership fee50%	17000
		To Entrance fee 50%	5000
5000X10/100		By Sports	
To Surplus		income	500
		By Sundries	
	76500	By Sale of old newspapers	76500

5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **What are the merits and demerits of road transport?**
This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
   - All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
   - Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
   - Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
   - Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
   - Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
   - Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
   - The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	4000	By Salaries	3000
Subscriptions		By	
To	2080	Entertainment	1600
Entertainment	120	expenses	600
receipts		By General	2000
To Sale of old		expenses	1400
furniture		By Investments	600
(Book value :	3000	By Printing	600
200)		By Furniture	
To Donations		By Balance c/d	
	9800		9800

Additional information:

1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries (3000+500)	3500	By Subscriptions (4000+1000)	5000
To Entertainment expenses	1600		2080
		By Entertainment receipts	160
To General expenses	600	By Deficit	
To printing	1400		
To DEP on furniture (600X10/100)	60		
To loss of old furniture sold(200-120)	80		
	7240		7240

నీటి ట్యాంకులపై నిర్లక్ష్యం

❖ చోద్యం చూస్తున్న అధికారులు
❖ పట్టించుకోని ప్రజాప్రతినిధులు

బషీరాబాద్: స్వచ్ఛమైన నీటిని తాగితే సకల రోగాలు దరి చేరవని వైద్యులు, ఆరోగ్యం గురించి అంతో ఇంతో తెలిసిన వారు చెబుతుంటారు. కాని గ్రామాల్లో మంచినీటిని సరఫరా చేసే ట్యాంకులు అపరిశుభ్రతకు అడ్రస్‌గా మారాయి. దీంతో మంచినీటి సరఫరా అగమ్యగోచరంగా మారింది. సకల జీవులకు నీరే ప్రాణధారం. అలాంటి నీటిపై గ్రామాల్లో నిర్లక్ష్యపు నీడలు అలుముకున్నాయి. గ్రామాల్లో ప్రజలకు నీళ్లందించే ట్యాంకులను 15 రోజులకు ఒకసారైనా శుభ్రం చేయాలి. కాని గ్రామాల్లో సంవత్సరాల తరబడి శుభ్రం చేయడం లేదు. దీంతో నీటి సరఫరా పైపుల లీకేజీలు, చెక్‌బాల్స్ వద్ద అపరి శుభ్రంగా మారి తాగునీరు కలుషితమవుతుందని గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

మండలంలో 16 గ్రామా పంచాయతీలు ఉండగా ఊరికొక ఓహెచ్‌ఆర్ ట్యాంకు, మినీ ట్యాంకులు, డైరెక్ట్ పంపింగ్ సిస్టమ్‌ల ద్వారా మంచినీటి సరఫరా జరుగుతున్నది. ఈ ట్యాంకులను సంవత్సరాల తరబడి శుభ్రం చేయకపోవడమే కాకుండా క్లోరినేషన్ సైతం జరగడం లేదనే విమర్శలు ఉన్నాయి. ట్యాంకులపై శుభ్రం చేసిన తేదీలను రాయడం లేదు. మరికొన్ని గ్రామాల్లో పైపులు లీకేజీలు వాల్వ్‌లు అస్తవ్యస్తంగా మారి, నీరు కలుషితమవుతున్నది. ట్యాంకులు శుభ్రం చేయకపోవడంతో ట్యాంకుల్లో నాచు, ఇతర క్రిములు పెరిగే అవకాశం లేకపోలేదు.


ఓ గ్రామంలో మంచినీటి ట్యాంకు దుస్థితి


ట్యాంకు వద్ద లీకేజీ అవుతున్న పైపులైన్

ట్యాంకులను శుభ్రం ఇలా చేయాలి

- ట్యాంకులను శుభ్రం చేసిన తేదీలను ఎప్పటికప్పుడు ట్యాంకులపై విధిగా రాయాలి
- ప్రతి నెల తప్పకుండా బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేయాలి
- నెలలో ఒక్క రోజు బ్లీచింగ్ పౌడర్ ట్యాంకు లోపలి భాగంలో పూత పూసి ఒక్కరోజు ఆరబెట్టాలి.
- పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- ట్యాంకుల్లో నాచు,క్రిములు లేకుండా జాగ్రత్తలు వహించాలి.
- తాగునీటి సరఫరా పైపులు లీకేజీలు లేకుండా గ్రామ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలి.

జనార్దన్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి


మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి

తాండూరు రూరల్: తాండూరు మండలం మిట్టబాసుపల్లి గ్రామ టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి తండ్రి జనార్దన్‌రెడ్డి శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.మంత్రివెంట మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు జి.రాందాస్, మండల రైతు సంఘం కన్వీనర్ పి.రాంలింగారెడ్డి, టీఆఎస్ జిల్లా నాయకులు వడ్డే శ్రీనివాస్, సర్పంచు ఇస్మాయిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లప్ప,మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్, నారాయణరెడ్డి, ఉన్నారు.

పాత తాండూరు పరిధిలో నేడు కరెంటు కోతలు

తాండూరు, నమస్తే తెలంగాణ: పట్టణ పరిధిలోని పాత తాండూరు సబ్ స్టేషన్ నుండి ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏడీ రాందాస్ తెలిపారు. కొత్త లైన్ల ఏర్పాటుతో పాటు కరెంటు స్థంభాల పనుల కారణంగా కరెంటు సిబ్బంది పనులు చేస్తారని తెలిపారు. అందువల్ల పాత తాండూరు సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అయ్యే పాత తాండూరు, అయ్యప్పనగర్, గ్రీన్‌సిటీ కాలనీల్లో కరెంటు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు, తిరిగి సాయంత్రం ఆరుగంటల తరువాత కరెంటును పునరుద్ధరిస్తామని తెలిపారు. ప్రజలు కలుగుతున్న ఈ అసౌకర్యాన్ని గుర్తించాలని కోరారు.

యువత శక్తికి, ఉత్సాహానికి క్రీడలు దోహదం

ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నకృష్ణారెడ్డి

తాండూరు టౌన్: స్వామి వివేకనంద జయంతి (జనవరి 12)ను, యువజన ఉత్సవాలను పురస్కరించుకొని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో శనివారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అట్టహాసంగా ఓపెన్ టూ ఆల్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో ముఖ్య అథితిగా పాల్గొన్న ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నకృష్ణారెడ్డి మాట్లాడుతూ యువత శక్తికి, ఉత్సాహానికి క్రీడలు దోహదపడుతాయన్నారు. యువతకు ఆదర్శమైనటువంటి స్వామి వివేకనందుని మార్గంలో నేటి యువత నడువాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. ముఖ్య వక్త కూర జయదేవ్ మాట్లాడుతూ యువత పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి భారతదేశ కట్టుబాట్లను మరచి ప్రవర్తించడంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు క్రీడల్లో పాల్గొంటే ఇబ్బందులు లేకుండా అనుకున్నది సాధిస్తామన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు పటేల్ రవిశంకర్ మాట్లాడుతూ రవిశంకర్ చారిటేబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో యువతను పోత్సహించేందుకు పలు కార్యక్రమాలతో పాటు సమాజ సేవలో భాగంగా పలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీలను రవిశంకర్ చారిటబుల్‌ట్రస్టు సౌజన్యంతో నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నమని తెలిపారు. అనంతరం క్రీడాపోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా ప్రముఖ్ కమల్‌రెడ్డి, తాండూరు పట్టణ అధ్యక్షుడు సీహెచ్ నరహరిరెడ్డి, నగర కార్యదర్శి నందీశ్వర్, బాగ్ కన్వీనర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి పటేల్ విజయ్‌కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజేందర్‌రెడ్డి, జూనియర్ కళశాల ప్రిన్సిపల్ శంకర్‌నాయక్, ఏబీవీపీ ప్రతినిధులు, బీజేపీ నేతలు ఉన్నారు.


క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నకృష్ణారెడ్డి

వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

ట్రస్టు చైర్మన్ పటేల్ రవిశంకర్

యాలాల: ప్రతి యువకుడు వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని రవి శంకర్ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ పటేల్ రవిశంకర్ అన్నారు. శనివారం యువజన ఉత్సవాల సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో 5 కిలోమీటర్ల పరుగు పందెంను మండల పరిధిలోని లక్ష్మినారాయణపూర్ చౌరస్తాలో జండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడారు. క్రీడలు శరీర దారుఢ్యానికి, మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడలు సమానత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలు ప్రాముఖ్యమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు చిన్నారెడ్డి, కార్యదర్శి కమాల్‌రెడ్డి,నాయకులు పటేల్ జయశ్రీ, జయదేవ్, పీఈటీలు కేశవరెడ్డి, గంగప్ప, క్రీడాకారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రవిశంకర్

పెద్దేముల్ ఇన్‌చార్జి ఎస్సైగా రాజు

పెద్దేముల్: పెద్దేముల్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి ఎస్సైగా రాజు నియామకమయ్యారు. పెద్దేముల్‌లో పనిచేస్తున్న ఎస్సై వెంకటశ్రీను వ్యక్తిగత కారణాల వల్ల సుమారు వారం రోజులు సెలవు పెట్టినట్లు సమాచారం. దీంతో కరన్‌కోట్ ఎస్సైగా పనిచేస్తున్న రాజుకు పెద్దేముల్ ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. వెంకటశ్రీను విధుల్లో చేరేదాకా రాజు పెద్దేముల్ ఎస్సైగా కొనసాగుతారు.

ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా భాస్కర్ నియామకం

తాండూరు రూరల్: తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా జినుగుర్తి గ్రామానికి చెందిన భాస్కర్‌ను నియమిస్తూ నియోజకర్గ ఇన్‌చార్జి ఎం.రమేష్ శనివారం నియామక పత్రం అందజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని నూతన అధ్యక్షులు భాస్కర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఉత్తమ్ చంద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సుధాకర్, పార్టీ నాయకులు పి.రాములు, సీనియర్ నాయకులు నర్సింహులు, మాజీ కౌన్సిలరు వెంట్‌రాములు నాయక్, పలువు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నియామకపత్రం అందజేస్తున్న రమేష్

కేంద్ర పథకాలను సద్వినియోగించుకోవాలి

తాండూరు పట్టణంలో గడప గడపకు బీజేపీ నినాదంతో ప్రచారం

తాండూరు, నమస్తే తెలంగాణ: కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తాండూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు బంటారం భద్రేశ్వర్ పేర్కొన్నారు. బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం గడప గడపకు బీజేపీ నినాదంతో ప్రచారం నిర్వహించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి పేద కుటుంబానికి మరుగు దొడ్డి నిర్మించుకునేందుకు రూ. 12 వేల ఆర్థిక సహాయాన్ని ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. తాండూరు పట్టణంలోని మల్‌రెడ్డిపల్లి, సాయిపూర్, మాణిక్‌నగర్, ఇందిరానగర్, వాల్మికీనగర్, సీతారాంపేట్, పాత తాండూరు తదితర ప్రాంతాల్లో మరుగు దొడ్లు లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని, అయితే మున్సిపల్ అధికారులు మురికి వాడల్లో నివసిస్తున్న ప్రజల్లో సరైన అవగాహన కల్పించడం లేదన్నారు. అందువల్ల పట్టణంలో పలు కుటుంబాలు ఇంకా మరుగుదొడ్డి కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పట్టణంలో పరిశుభ్రత విషయంలో కూడా ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంతో మున్సిపల్ అధికారులు, సిబ్బంది శ్రద్ధ పెట్టడం లేదన్నారు. స్వచ్ భారత్ లక్ష్యాలు నెరవేర్చాలంటే ప్రజల్లో ప్రభుత్వ శాఖల అధికారులు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి బాల్‌రాజ్, నారా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


మల్‌రెడ్డిపల్లిలో గడప గడపకు బీజేపీ నినాదంతో ప్రచారం చేస్తున్న నాయకులు

మొరాయించిన ఆర్టీసీ బస్సు

పెద్దేముల్:పెద్దేముల్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సు మొరాయించింది. తాండూరు–కోట్‌పల్లి మెయిన్ రోడ్డుకు అడ్డంగా నిలిచిపోవడంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. వివరాలిలా ఉన్నాయి. తాండూరు ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు (నెంబరు ఏపీ 28 జెడ్ 1645) శనివారం నాగులపల్లికి వెళ్లి...తిరుగు ప్రయాణంలో పెద్దేముల్ తండా మీదుగా పెద్దేముల్‌కు చేరుకుంది. పెద్దేముల్‌కు రాగానే తాండూరు వెళ్లేందుకు ఉన్న మలుపులో నడిరోడ్డుపై ఆగిపోయింది. డ్రైవర్ ఎంతగా ప్రయత్నించిగా లాభం లేకుండాపోయింది. మూల మలుపులో నడిరోడ్డుపై బస్సు ఆగిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మధ్యాహ్న సమయంలో తాండూరు డిపోకు చెందిన మెకానికల్ సిబ్బంది వచ్చి మరమ్మతులు చేసి బస్సును తాండూరు డిపోకు తీసుకెళ్లారు.



మైనర్‌తో పారిపోయి పెండ్లి ... కేసు నమోదు

వికారాబాద్ రూరల్: బాలికతో పారిపోయి పెండ్లి చేసుకుని కొడంగల్ పోలీసులకు చిక్కిన సంఘటన వికారాబాద్ మండల పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ మండలం మదన్‌పల్లి గ్రామానికి చెందిన జెట్నే శ్రీకాంత్ గ్రామంలో డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన ఓ బాలిక స్థానిక పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. గతంలో జూలై మాసంలో కూడా శ్రీకాంత్ ఈ బాలికతో పారిపోయి వారం రోజులకు పోలీసులకు చిక్కారు. అప్పుడు కూడా పోలీసులు కేసు నమోదు చేయడంతో జైలుకు వెళ్లి వచ్చాడు. అయితే డిసెంబర్ 13న శ్రీకాంత్ మళ్లీ అదే బాలికను తీసుకుని పారిపోయి యాదగిరిగుట్ట దేవాలయంలో పెండ్లి చేసుకున్నాడు. అక్కడినుండి శ్రీకాంత్ వికారాబాద్ జాల్లా కొడంగల్‌లో అద్దె గది తీసుకుని ఉంటున్నాడు. రెండు మూడు రోజుల క్రితం తన స్నేహితుడితో ఫోన్లో మాట్లాడటంతో పోలీసులు శ్రీకాంత్ ఫోన్ ట్యాప్ చేశారు. దీంతో ఫోన్ ఆధారంగా కొడంగల్‌లో అద్దె ఇంట్లో ఉంటున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వెళ్లి వారిని పట్టుకొచ్చి ప్రస్తుతం వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. గతంలో కూడా బాలికను ఎత్తుకుపోయినందుకు గ్రామంలో పంచాయతి పెట్టి శ్రీకాంత్‌కు రూ.50 వేలు జరిమాన విధించారు. 1098 సహకారంతో నగరంలోని నింబోలి అడ్డలో ఉన్న హోంకు తరలించనున్నారు. ఈ మేరకు బాలికను అపహరణ చేసి పెండ్లి చేసుకున్నందుకు, అదే విధంగా పెండ్లికి సహకరించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

పెద్దేముల్ మండలంలో ఇసుక ట్రాక్టర్ సీజ్

పెద్దేముల్: ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు సీజ్ చేశారు. అందుకు సంబంధించి ఇన్‌ఛార్జి ఎస్సై ఎన్.రాజు తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని మన్‌సాన్‌పల్లి వాగు సమీపంలో శనివారం ఉదయం 7 గంటల సమయంలో ఇసుక లోడ్ ట్రాక్టర్ (నెంబర్.టీఎస్ 07 యూసీ 5729)ను పోలీసులు గుర్తించారు. అందుబాటులో డ్రైవర్ లేకపోవడంతో పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై వివరించారు.

గ్రంథాలయాలకు మహర్దశ

- మౌలిక సదుపాయాలపై సర్కార్ ప్రత్యేక దృష్టి
- విలేకర్ల సమావేశంలో గ్రంథాలయం డైరెక్టర్ శోభారాణి



అసంపూర్తిగా ఉన్న నూతన భవనాన్ని పరిశీలిస్తున్న శోభారాణి టీఎస్‌ఈడబ్లూడీసీ శ్రీనివాస్

తాండూరు టౌన్: తెలంగాణ సర్కార్ హయాంలో గ్రంథాలయాలకు మహర్ధశ ప్రారంభమైందని గ్రంథాలయం డైరెక్టర్ శోభారాణి అన్నారు. జిల్లాని 18 గ్రంథాలయాలతో పాటు 67 బుక్ డిపాజిట్ సెంటర్లలో మౌలిక సదుపాయాలకు ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. ముఖ్యంగా లైబ్రేరియన్‌లతో పాటు పలు వసతులను కల్పించనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధిత కార్యాచరణ ప్రారంభించామని తెలిపారు. గత పదేళ్లుగా తాండూరులో అసంపూర్తిగా ఉన్న గ్రంథాలయం నిర్మాణంతో పాటు షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణంకు టీఎస్‌ఈడబ్లూడీసీ శ్రీనివాస్‌తో పరిశీలన చేయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని శాఖ గ్రంథాలయాలను కూడా త్వరలో పరిశీలించి మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. మున్సిపాలిటీలతో పాటు గ్రామ పంచాయతీ నుంచి గ్రాంథాలయం అభివృద్ధికి రావాల్సిన నిధులు కూడా చెల్లించాలని సూచించారు.

వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

జిబ్రా క్రాసింగ్ లైన్లను పరిశీలించిన సీఐ వెంకట్రామయ్య

వికారాబాద్ టౌన్: వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వికారాబాద్ సీఐ మాగంటి వెంకట్రామయ్య అన్నారు. శనివారం వికారాబాద్ పట్టణంలోని ప్రధాన రోడ్డులో వేస్తున్న జిబ్రా క్రాసింగ్ లైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాహనాదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. రోజు రోజుకూ వికారాబాద్‌లో వాహనాల రద్దీ పెరిగిందని, అందులో భాగంగానే పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి జిబ్రా క్రాసింగ్ లైన్లు స్థాప్ లైన్లను వేస్తున్నామన్నారు. ఇక నుండి వాహనాదారులందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలును పాటించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. చాలా మంది నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతున్నారని ఆయన మండిపడ్డారు.

ఇక నుండి నిబంధనలు పాటించని వాహనాదారులపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలను ఎవరు ఎలా నడుపుతున్నారో సీసీ కెమెరాలో బందీలవుతామన్న సంగతి మరిచిపోవద్దన్నారు. వాహనాలను పట్టణంలో అతివేగంగా నడుపకూడదని ఆయన పేర్కొన్నారు. అలాంటపుడే ప్రమాదాలు జరగవని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ సురేష్, పోలీసులు ఉన్నారు.

లొంగిపోయిన హన్మాపూర్ సర్పంచ్

- ● జైలుకు తరలించిన పోలీసులు
- ● వివరాలు వెల్లడించిన డీఎస్పీ రామచంద్రుడు

పెద్దేముల్: ప్రేమ వ్యవహారానికి సంబంధించి ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఓ యువకుడి ఆత్మహత్యకు కారకులయ్యారనే కేసులో ఇన్నాళ్లు అజ్ఞాతంలోనున్న సర్పంచ్ లొంక నర్సింహులు, మరో వ్యక్తి లొంక రాములు శనివారం ఉదయం తాండూరు పోలీసుల ముందు లొంగిపోయారు. దీంతో పోలీసులు వెంటనే వారిద్దరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి తాండూరు డీఎస్పీ రామచంద్రుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని హన్మాపూర్ గ్రామానికి చెందిన బక్కని అశోక్ (22), అదే గ్రామంలోని తమ సామాజిక వర్గానికే చెందిన ఇంటర్మీడియట్ చదువుతున్న యువతి ప్రేమించుకుంటున్నారు. విషయం యువతి తల్లిదండ్రులకు తెలియడంతో యువకుడితోనే తమ కూతురు పెళ్లి జరిగేలా చేయాలని గ్రామ సర్పంచ్ లొంక నర్సింహులు, లొంక రాములును ఆశ్రయించారు. దీంతో యువతి, యువకుడి కుటుంబ సభ్యులను సర్పంచ్ తమ ఇంటి వద్దకు పిలిపించి పంచాయతీ పెట్టారు. ప్రేమించిన యువతిని పెళ్లి చేసుకోవాలని చెప్పడంతో అందుకు అశోక్ కూడా అంగీకరించాడు. అయితే తమ చెల్లెలి పెళ్లి కుదురుతోందని, ఆమె పెళ్లి కాగానే తాము కూడా పెళ్లి చేసుకుంటామని అశోక్ గ్రామపెద్దల ముందు చెప్పాడు. యువకుడిపై గ్రామ పెద్దలకు నమ్మకం కుదరకపోవడంతో పెళ్లి ఇప్పట్లో చేసుకోకపోతే తమ వద్ద రూ.2 లక్షలు డిపాజిట్ చేయాలని, డబ్బులు చెల్లించకపోతే రెండెకరాల పొలాన్ని రాసివ్వాలని షరతు విధించి, కులం పేరుతో దూషించారు. దీంతో మనస్థాపం చెందిన అశోక్ నవంబర్ 30వ తేదీన గ్రామ సమీపంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తన తమ్ముడి ఆత్మహత్యకు సర్పంచ్ లొంక నర్సింహులు, రాములు కారణమని మృతుడి అన్న రమాకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో తాండూరు డీఎస్పీ రామచంద్రుడు, సీఐ సైదిరెడ్డి గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. ఈ మేరకు కేసులు నమోదు చేశారు.



తాండూరు డీఎస్పీ కార్యాలయంవద్ద లొంగిపోయిన సర్పంచ్ లొంక నర్సింహులు, లొంక రాములు

లొంగిపోయిన వెంటనే రిమాండ్...

హన్మాపూర్ సర్పంచ్ లొంక నర్సింహులు, లొంక రాములుపై కేసు నమోదు అయినప్పట్నుంచి పరారీలోనే ఉన్నారు. శనివారం ఉదయం తాండూరు డీఎస్పీ కార్యాలయానికి చేరుకుని వారిద్దరూ లొంగిపోయారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు, యువకుడిని కులం పేరుతో దూషించి, ఆత్మహత్యకు కారణమయ్యారనే కారణంగా ఐపీసీ సెక్షన్ 306 కింద కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దర్నీ అరెస్టు చేసి జైలుకు పంపించారు.

టమాటా రైతులకు గిట్టుబాటు ధరను కల్పించండి

- ● మార్కెట్‌లో ధరలేక రోడ్డుపై పారబోసిన రైతు
- ● రైతుకు భరోసా ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి


కోట్‌పల్లి: రైతే దేశానికే రాజు అంటూ చెప్పుకోవడమే కానీ ఆచరణలో పెట్టడం లేదని రైతులు కంటతడి పెడుతున్నారు. ప్రభుత్వం చెప్పే మాటలు భాగానే ఉన్నాయ్ కానీ వాటిని ఆచరణసాధ్యం చేస్తే రైతులకు మేలు జరుగుతుందని రైతులు అంటున్నారు. వివరాలిలా ఉన్నాయి.

వికారాబాద్ జిల్లాలోని మైలారందేవరం గ్రామానికి చెందిన రైతు వెంకట్‌రెడ్డి తనకున్న 3 ఎకరాల్లో టమాటా పంటను సాగు చేశాడు. పంటకు 1లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం, తీరా పంట చేతికొచ్చింది. అమ్ముకునేందుకు తాండూర్ మార్కెట్‌కు ఆటోలో తీసుకెల్లి, రాత్రంతా అక్కడే ఉన్న ఆ రైతు తీసుకెల్లిన టమాట బాక్సులను ఎవరూ కొనేందుకు ముందుకు రాలేదు. దీంతో రైతు రాత్రంతా అక్కడే ఉండి ఉదయాన్నే ఎలా తీసుకెల్లాడో అలాగే టమాట బాక్సులను తీసుకుని వచ్చి కోట్‌పల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో వద్ద ఆర్అండ్‌బీ రోడ్డుపై 180 టమాట బాక్సులను పారబోసి ఆవేధన వ్యక్తం చేశారు. కష్టపడి టమాట పంటను 1 లక్ష రూపాయల పెట్టుబడులు పెట్టి చేతికొచ్చాక చేసిన కష్టాన్ని రోడ్డుపై చల్లితే ఆ బాధ ఎలా ఉంటుందో ఒక్కమారు ఆలోచించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని రైతు కంటతడి పెట్టినాడు. రైతులకు భరోసాను ఇస్తామని, రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని నాయకులు చెప్పడమే కానీ ఆచరణలో ఎందుకు పెట్టడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టమాట రైతులకు గిట్టుబాటు ధరను కల్పించి రైతులను ఆదుకుంటే బాగుంటుందని రైతులు కోరుతున్నారు. లేదంటే మాకు చావే శరణ్యమని రైతులు ఆక్రోశానికి లోనౌతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల పట్ల నిఘా ఏర్పాటు చేసి రైతులకు అన్ని విధాలుగా ఆదుకుని దేశ రైతు భవిష్యత్తును చక్కదిద్దాలని పలువురు రైతులు కోరుతున్నారు.



మార్కెట్‌లో టమాటాకు ధరలు లేక రోడ్డుపై పారబోస్తున్న రైతులు

పంట ఆశాజనకం, ధర శూన్యం



తమకున్న 3 ఎకరాల్లో టమాటా పంటను సాగు చేశాను. టమాట పంటకు అప్పు తెచ్చి లక్ష రూపాయల వరకు పెట్టుబడులు పెట్టినాను. కాలం కలిసొచ్చి తమకు మంచి దిగుబడే వచ్చింది. కానీ చేతికొచ్చిన పంటను మార్కెకు తరలించి అమ్ముదామనుకుంటే ధరలు లేవు, టమాటాలను తెంపిచ్చిన కూలీలకు పత్తి అమ్ముకుని వారికి కూలీ డబ్బులను అందించాను. ప్రభుత్వం మా బాధను చూసి పంటలకు మద్దతు ధరను కల్పించి మమ్మల్ని ఆదుకుంటే బాగుంటుంది.

– రైతు వెంకట్‌రెడ్డి

ముళ్ల పొదలతో నిండిన పాఠశాల మైదానం

- గాయాలపాలవుతున్న విద్యార్థులు
- జనగాం పాఠశాలలో దుస్థితి

పెద్దేముల్: ఆ పాఠశాలలో విద్యార్థులకు విశాలమైన మైదానం ఉంది. కానీ అందులో ఆడుకునేందుకు అనువైన పరిస్థితులు లేవు. మైదానం నిండా రాళ్లు పరుచుకున్నాయి. దీనికితోడు ముళ్ల చెట్లు మొలిచాయి. దీంతో అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా...మైదానం ఉన్నా ఆడుకునే అవకాశం లేకుండా మారింది విద్యార్థుల పరిస్థితి. మండలంలోని జనగాం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ దుస్థితి నెలకొంది. ఈ పాఠశాలలో ప్రస్తుతం ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు కొనసాగుతున్నది. సుమారుగా 150 మంది వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు. ఆటలు ఆడుకునేందుకు ప్రతీ తరగతికి ఓ పీరియడ్‌ను కేటాయిస్తున్నా...విద్యార్థులకు ఎలాంటి ఉపయోగం లేకుండాపోతున్నది. ముఖ్యంగా ఆటలు ఆడించే ఉపాధ్యాయులు లేరు. కొంతమంది ఉపాధ్యాయులు ఆటలు ఆడిపించేందుకు సిద్ధంగా ఉంటున్నా ఈ పాఠశాలలో ఆడుకునేందుకు అనువైన పరిస్థితులే కనిపించడం లేదు. మైదానం నిండుగా రాళ్లు పరుచుకుని ఉండడంతో ఆడుకునే సమయంలో విద్యార్థుల కాళ్లకు తట్లు తాకి గాయాల పాలవుతున్నారు. అంతేగాకుండా మైదానం నిండుగా ముళ్ల చెట్లే దర్శనం ఇస్తున్నాయి. వీటిని తొలగించేందుకు పాఠశాల యాజమాన్యం కూడా సుముఖంగా లేకపోవడంతో ముళ్ల చెట్లు ఏటేటా పెరిగిపోతున్నాయి. దీంతో పాఠశాల చుట్టూ చిట్టడివిలా దర్శనం ఇస్తున్నది. అహ్లాదం ఉండాల్సిన ప్రదేశంలో ముళ్లచెట్లు దర్శనం ఇవ్వడంతో భయానక వాతావరణ పరిస్థితులుఏర్పడుతున్నాయి.



మైదానంలో ఉన్న రాళ్లు, చెట్లు

ఈజీఎస్ ద్వారా పనులు చేయించండి...

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపడితే ప్రయోజనకరంగా ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. దీనిద్వారా గ్రామస్తులకు పని కల్పించడంతో పాటుగా సమస్య కూడా పరిష్కారం అవుతుందని అంటున్నారు. ముళ్ల చెట్ల తొలగింపుతో పాటే మైదానంలో మట్టిని పోయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు సమస్యను గుర్తించి పరిష్కారం చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

స్వచ్ఛత కోసం వాసన్ కృషి



చెత్తను వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వాసన్ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్లు

- **పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన**
- **తడి,పొడిచెత్తను వేరు చేయాలి**
- **పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం**
- **ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలి**
- **నీటి పొదుపుపై సూచనలు**
- **వాసన్ సంస్థ సేవలపై ప్రజల ఆనందం**

వికారాబాద్ టౌన్ : వాసన్ స్వచ్ఛంద సంస్థ సేవలు మరువలేనివని అంటున్నారు పలువురు ప్రజలు. గత కొన్ని రోజులుగా వికారాబాద్ పట్టణంలో తడిచెత్త, పొడిచెత్తను వేరు చేయుట, వాటర్ పొదుపు, ఇంటింటికీ నల్లాలు, పరిసరాల పరిశుభ్రతపై సంస్థ ఆర్గనైజర్లు అవగాహన కల్పిస్తున్నారు. అదే విధంగా పరిగి, దౌల్తబాద్ మండలాల్లో ఉన్న ప్రజలకు పొలాల్లో రాతి కట్టలు కట్టించడం, చెక్‌డ్యాంలు కట్టించడంపై ప్రజలకు, విద్యార్థులకు, రైతులకు, మహిళలకు వాసన్ ఆర్గనైజర్‌లు అవగాహన కల్పిస్తున్నారు. వికారాబాద్ ప్రాంతంలో 10 మంది ఆర్గనైజర్లు పని చేస్తున్నారు. వికారాబాద్ పట్టణంలో ప్రతి వార్డులో ఉన్న ఇంటింటికీ తిరిగి తడిచెత్త, పొడిచెత్తను వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు, మహిళలకు చక్కగా అవగాహన కల్పిస్తున్నారు. తడిచెత్త, పొడి చెత్త కలిపి ఇవ్వడం వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తుతాయో ప్రజలకు క్లుప్తంగా వివరించడం జరుగుతుంది. పరిసరాలను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేకుంటే ఆపరిశుభ్రతతో వచ్చే రోగాల గురించి ప్రజలకు చక్కగా వివరించడం జరుగుతంది. ఆదే విధంగా పలు వార్డులలో మహిళలతో, విద్యార్థులతో సమావేశాలు ఏర్పాటు చేసి వివరంగా అవగాహన కల్పిస్తున్నారు. పాత గోడలు పట్టణంలో ఎక్కడ కనిపించినా పరిశుభ్రపరిచి గోడలకు రంగులు వేయడం జరుగుతంది. వీటిని చూసిన ప్రజలు, మహిళలు, పలువురు నాయకులు వాసన్ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ల పని తీరును గ్రామస్తులు మెచ్చుకుంటున్నారు.

సమస్యల పరిష్కారానికి ఫేస్ బుక్‌లో ప్రత్యేక యాప్

వికారాబాద్‌లో సమస్యలు ఎక్కడ ఉన్నా ప్రజలు సమాచారం అందజేయడానికి సంస్థ ఆర్గనైజర్లు ఫేస్ బుక్‌లో vibrant vikarabad అనే యాప్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నా ఆ ఫేస్ బుక్ పేజీలో ప్రజలు ఎవరు పెట్టినా వెంటనే అక్కడకు చేరుకుని ఆర్గనైజర్లు ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతంది. ఈ యాప్ ఏర్పాటు చేసినప్పటి నుండి పలు వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించడం జరిగింది. వార్డులలో అపరిశుభ్రత కనిపించిన ప్రదేశాలను యాప్‌లో పెడితే వెంటనే పరిష్కరిస్తామని సంస్థ ఆర్గనైజర్లు తెలిపారు.

1999లో వాసన్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు

వాసన్ స్వచ్ఛంద సంస్థను నగరంలోని తార్నాకలో 1999లో సీఈవో రాంచంద్రుడు ఏర్పాటు చేయడం జరిగింది. సంస్థ ప్రారంభం చేసినప్పుడు 6,7గురు మాత్రమే ఆర్గనైజర్లు ఉన్నారు. ప్రస్తుతం 50 మంది ఆర్గనైజర్లు పనిచేస్తున్నారు. ఈ సంస్థ మన తెలంగాణ రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో పని చేస్తుంది. అలాగే ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, జార్ఖండ్, వెస్ట్ బెంగాల్, జమ్ము కాశ్మీర్ రాష్ట్రాలలో కూడ ఆయా ప్రాంతాలలో ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తుంది. వికారాబాద్ ప్రాంతంలో వికారాబాద్ పట్టణం, పరిగి, దౌల్తబాద్ మండలంలో 10 మంది ఆర్గనైజర్లు గత కొన్ని నెలలుగా పని చేయడం జరుగుతంది. వికారాబాద్‌లో తడిచెత్త పొడిచెత్త వేరు చేయుట, వాటర్ పొదుపు, ఇంటింటికీ నల్లాలు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు. పరిగి, దౌల్తాబాద్ మండలాల్లో రైతుల కోసం చెక్‌డ్యాంల నిర్మాణం, పొలాల్లో రాతి కట్టల నిర్మాణంపై, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు.



పరిసరాల పరిశుభ్రత గురించి మహిళలకు అవగాహన కల్పిస్తున్న వాసన్ సంస్థ ఆధికారి

ప్రతి వారం అధికారులు, సిబ్బందితో మీటింగ్‌లు

వాసన్ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్‌లు ప్రతి వారం వికారాబాద్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, మెప్మా సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. సమావేశాల్లో పరిసరాల పరిశుభ్రత గురించి, మురుగు కాలవల గురించి, మరుగు దొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పిస్తున్నారు. సిబ్బంది కూడ సంస్థ ఆర్గనైజర్లు తెలిపే విషయాలను చక్కగా పాటించడం జరుగుతుంది. వాసన్ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్లు వికారాబాద్‌లో ప్రతి ఇంటింటికీ తిరిగి పలు విషయాలపై చక్కగా ఆవగాహన కల్పించినప్పటి నుండి దాదాపు చాలా వరకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటున్నాయి.

వాసన్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

వాసన్ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ పనితీరు అభినందనీయం అని పలువురు అధికారులు పేర్కొంటున్నారు. పలు అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ దివ్య, మున్సిపల్ అధికారులు, పలువురు కౌన్సిలర్లు పాల్గొంటున్నారు. వీరి పనులను చూసి అధికారులు చక్కగా చేస్తున్నారంటూ కొనియాడుతున్నారు. ఇంటింకీ తిరిగి పలు సమస్యల పరిష్కారాని ప్రజలకు అవగాహన కల్పించడం చాలా సంతోషకరమంటున్నారు. చాలా మంది ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటున్నారని మున్సిపల్ అధికారులు తెలుపుతున్నారు.

సమస్యలను ఫేస్ బుక్ యాప్ పేజీలో పెట్టండి
వాసన్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ గోవింద్ రాజు



వికారాబాద్ పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఫేస్ బుక్‌లో ఉన్న యాప్ పేజీలో పెట్టండి వెంటనే స్పందించడం జరుగుతంది. ఇది వరకు ఈ యాప్‌లో చాలా వార్డుల నుండి పలువురు ప్రజలు పలు సమస్యల ఫోటోలు తీసి పెట్టారు. వాటిని చూసి వెంటనే అక్కడకు చేరుకుని ఆ పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది. వికారాబాద్ ప్రాంతంలో అధికారులు, మున్సిపల్ సిబ్బంది మా సేవలకు సహకరిస్తున్నారు. వారందరికీ ప్రత్యేక ధన్యావాదాలు.




పాత గోడలకు రంగులు వేస్తున్న మున్సిపల్ చైర్మన్, వాసన్ ఆర్గనైజర్లు

సమస్యల పరిష్కారానికే వాసన్ స్వచ్ఛంద సంస్థ
టౌన్ ప్లానర్ అజిత్



ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసమె వాసన్ స్వచ్ఛంద సంస్థ ఉంది. 1999లో ఈ సంస్థ నగరంలో ప్రారంభం అయ్యింది. ప్రస్తుతం 7 రాష్ట్రాల్లోని ఆయా ప్రాంతల్లో వాసన్ సంస్థ ఆర్గనైజర్లు పని చేస్తున్నారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యల పరిష్కారం విషయాలను చక్కగా అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు కూడ మా మాటలను విని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటున్నారు. మున్సిపల్ అధికారులతో ప్రతి వారం సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తున్నాం

పడకేసిన పారిశుద్ధ్యం ... పట్టించుకోని అధికారులు



బస్ షెల్టర్ ఆవరణలో పేరుకు పోయిన చెత్త

మోమిన్‌పేట : గ్రామాలు పరిశుభ్రతగ ఉన్నప్పుడే గ్రామాల ప్రజలు అనారోగ్య భారిన పడకుండా ఆరోగ్యవంతులుగా ఉంటారనే ఉద్దేశంతో దేశానికి పట్టు కొమ్మలైన గ్రామాలను పరిశుభ్రతకు నిలయాలుగా ఉంచాలని కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ పేరట అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నప్పటికీ గ్రామ పాలకుల నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో మండల కేంద్రమైన మోమిన్‌పేట గ్రామ పంచాయతీ అపరిశుభ్రతకు నిలయంగా మారింది. గ్రామంలో ఎప్పటికప్పుడు సులువుగా చెత్తను ఎత్తి వేయడానికి ప్రభుత్వం రిక్షాలను పంపిణీ చేస్తూ గ్రామంలో గల సర్వే 344 నెంబరులో డంపింగ్ యార్డును కూడా కేటాయించినప్పటికీ పాలకుల నిర్లక్ష్యము,అధికారుల అలసత్వము వలన రిక్షాలను పంపిణీ చేసిన నాటి నుండి నేటి వరకు వాటిని వినియోగించక పోవడంతో మూ లన పడివున్నాయి. గ్రామంలోని చెత్త చెదారం వేయాల్సిన డంపి ంగ్ యార్డులో స్థానికంగా చికెన్ వ్యాపారం చేసుకునే వారు వ్యర్థ పదార్థాలు వేయడానికి ఉపయో గిస్తున్నారు.. ఇరువురి నిర్లక్ష్యం వల్ల గ్రామంలో పేరుకు పోయిన చెత్త చెదారంతో గ్రామస్తులకు అవస్థలు తప్పడంలేదు, కాలనీలలో ఎక్కడ పడితే అక్కడే చెత్త చెదారం వేయడంతో దుర్గందంతో పాటు దోమల వ్యాప్తికి కారణమవుతుంది. దోమ కాటు వల్ల ప్రజలు పలు రోగాల భారిన పడుతున్నారు. దీనికి తోడు గ్రామంలో ప్రతి శనివారం జరిగే మేకల, కూరగాయల సంతలతో వారం వారం గ్రామంలోని ప్రధాన రోడ్డుపై కుల్లిన కూరగాయలను మేకల కొరకు తెచ్చే ఆకులు ఆలం సంతలలో విడిచి వెళ్లడంతో పంచాయతీ సిబ్బంది వాటిని ప్రధాన రోడ్డు పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో వేస్తున్నారు. గ్రామంలోకి వెళ్లే ప్రధాన రోడ్డుకు ఇరు వైపుల గల ఆర్ఎంపీ డాక్టర్లు నిర్వహించే క్లినిక్‌లలో వినియోగించిన ఇంజెక్షన్ సూదులు, బ్యాండేజ్‌లు, ఐవీలను మేకల సంత లోని ఆవరణలో ఇష్టానుసారంగా పడేవేయడంతో చుట్టు పరిసరాల ప్రాంతాలతో పాటు వార వారం మేకల సంతకు వచ్చే సంతదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పాత బస్‌స్టేషన్ సమీపంలో గల పండ్ల, హోటళ్ల వ్యాపారస్తులు బస్ షెల్టర్ అవరణలో ఇష్టానుసారంగా వ్యర్థ పదార్థాలు పడవేయడంతో బస్ షెల్టర్ ఆవరణ గ్రామానికి డంపింగ్ యార్డు స్థలంగా తలపిస్తుంది. మండల స్థాయి అధికారులకు కూత వేటు దూరంలో ఉన్న పరిసరాల ప్రాంతాలే శుభ్రతకు నోచుకోక పోతే మండల కేంద్రానికి కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామాల దుస్థితి ఏ విధంగా ఉంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మెయిన్ రోడ్డు పక్కన ఆర్ఎంపీ డాక్టర్లు వేస్తున్న వ్యర్థాలు



గ్రామంలోని కప్పల కుంట కాలనీలో ఉన్న చెత్త వద్ద పందుల సంచారం

పరిసరాల శుభ్రతకు ప్రత్యేక నిదులు కేటాయించాలి
టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బీ.ఆనందం



గ్రామంలో పారిశుద్ధం నిర్వహణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామంలో ఉన్న కంపు ,చెత్తను పారదోయాలి. అపరిశుభ్రత కారణంగా రోజుకు ఎంతో మంది ఆనారోగ్యం పాలవుతున్నారు. కేం ద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల ప రిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదు. అధికారులు చొరవ తీసుకుని గ్రామాల పరిసరాల శుభ్రతకు శ్రద్ధ చూపాలి.

సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం



కల్యాణలక్ష్మీ చెక్కును అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ఒమర్ జలీల్

- వ్యవసాయానికి నిరంతర ఉచిత కరెంటు చారిత్రాత్మకం
- ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- జిల్లా రూ.480కోట్లతో 1,260 చెరువుల పునరుద్ధరణ
- పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తా..
- వేగంగా మిషన్ భగీరథ పనులు
- అభివృద్ధికి తన వంతుగా నిధుల కేటాయింపు
- పూడూరు మండలంలో నేవీ రాడార్ వ్యవస్థ ఏర్పాటుపై సర్వే
- రవాణా శాఖ మంత్రి పి. మహేందర్‌రెడ్డి
- పరిగి మార్కెట్‌యార్డులో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం
- మండల పరిధిలోని మిట్టకోడూర్ పెద్ద చెరువు పనులకు శంకుస్థాపన



పరిగి ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

పరిగి, నమస్తే తెలంగాణ : తెలంగాణ రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి డాక్టర్ పీ.మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం పరిగిలో రూ.57.16లక్షలతో బస్టాండ్ విస్తరణ, అభివృద్ధి పనులకు మంత్రి మహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి హైదరాబాద్‌కు ఏసీ, నాన్ స్టాప్ బస్సులు నడిపిస్తామని మంత్రి చెప్పారు. లాంగ్ రూట్‌లో నడుస్తున్న బస్సులతో లాభాలు వస్తున్నాయని, పల్లెవెలుగు బస్సులతో నష్టాలు వస్తున్నా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో నడుపుతున్న ఆర్టీసీ గ్రామీణ ప్రాంతాలలో అవసరమైన మేరకు బస్సులు నడిపిస్తుందని చెప్పారు. ఆర్టీసీని బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ బడ్జెట్‌లో రూ.1000కోట్లు కేటాయించారని తెలిపారు. రంగారెడ్డి రీజియన్ పరిధిలో 11.39కోట్ల రూపాయలు సీబీఎస్, జేబీఎస్‌లతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని బస్టాండ్‌ల అభివృద్ధికి అందించామని మంత్రి చెప్పారు. ముంబయి బస్సును పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పరిగిలో ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టే దుకాణాల సముదాయంలో ప్రస్తుతం చిన్న దుకాణాలు నడిపించుకుంటున్న చిరు వ్యాపారులకే అవకాశం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తాండూరులో సైతం ఇదే విధంగా చిరువ్యాపారులకు దుకాణాలు కేటాయించామని అన్నారు. అదే విధంగా పరిగిలోనూ డబ్బాల వారికి ఈ దుకాణాలు కేటాయిస్తామన్నారు. పరిగి సమీపంలో నిర్మాణం చేపట్టిన 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సంక్రాంతి పండుగ తర్వాత ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పరిగి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు త్వరలోనే చేపడతామని మంత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గానికి రూ.10కోట్ల రూపాయలు అభివృద్ధికి కేటాయించారని, ఇటీవలె 25కోట్లు మంజూరయ్యాయని అన్నారు. పరిగి నియోజకవర్గ అభివృద్ధికి తనవంతుగా నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లాలో 1260 చెరువుల పునరుద్ధరణకు 480కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, పనులు వివిధ దశలలో కొనసాగుతున్నట్లు మంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు. ఇంటింటికీ తాగునీటి సరఫరాకు సంబంధించి మిషన్ భగీరథ పనులు వేగంగా జరుగుతున్నాయని, సకాలంలో ఈ కార్యక్రమం పూర్తి చేసేందుకు సీఎం కేసీఆర్ స్వయంగా పర్యవేక్షణ చేస్తున్నారని, జిల్లాలో కలెక్టర్‌లు సైతం ప్రత్యేకంగా ఈ పనులను వేగిరంగా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారని మంత్రి చెప్పారు. ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్లకు టీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయబడ్డాయని అన్నారు. 350కోట్ల రూపాయలతో జాతీయ రహదారి నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయని మంత్రి వెల్లడించారు. జాతీయ రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. పూడూరు మండలంలో నేవీ రాడార్ వ్యవస్థ ఏర్పాటు జరుగబోతుందని, ఇందుకు సంబంధించిన సర్వే జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి కోసం కృషి చేస్తానని, తద్వారా ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని మంత్రి అన్నారు. 24 గంటలపాటు వ్యవసాయానికి ఉచితంగా కరెంటు సరఫరా చేయడం దేశంలోనే ప్రప్రథమమని మంత్రి తెలిపారు. నాణ్యమైన కరెంటు వ్యవసాయానికి అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మే నెల నుంచి ఎకరాకు 4వేల రూపాయలు చొప్పున రైతులకు వారి బ్యాంకు ఖాతాలలో పెట్టుబడి డబ్బులు జమ చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు. రైతులు పండించే ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఓమర్ జలీల్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి అవకాశాలతో మరింత ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. జిల్లాలో మిషన్ భగీరథ పథకం పనులు వేగంగా జరిగేలా చూస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. పరిగిలోని ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ, అభివృద్ధికి ఏసీడీపీ నుంచి 28లక్షల రూపాయలు పైగా కేటాయించడం జరిగిందన్నారు. పరిగి ప్రాంత ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకే ఈ నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లాంగ్ రూట్‌లో బస్సులు నడిపించాలని, వివిధ అంశాలపై మంత్రికి విన్నవించారు. 220 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయిందని, పలు గ్రామాలలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలు సాధ్యమైనంత త్వరగా చేపట్టాలని మంత్రిని కోరారు. టీఆర్‌ఎస్ నాయకుడు కొప్పుల మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు. ఆర్టీసీని పరిరక్షించేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పరిగి మండలానికి సంబంధించి 21 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద చెక్కులను మంత్రి మహేందర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల బోర్డులను రెండవ అధికార భాష ఉర్దూలో కూడా రాయాలని జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మీర్ మహమూద్‌అలీ మంత్రి మహేందర్‌రెడ్డిని కోరగా వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్టీసీ అధికారులను మంత్రి ఆదేశించారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

పరిగిలోని మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి డాక్టర్ పీ.మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. వికారాబాద్ జిల్లాలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా దాదాపూర్, కులకచర్లలో కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని టీఆర్‌ఎస్ నాయకుడు కొప్పుల మహేశ్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఆర్.ఆంజనేయులు మంత్రి మహేందర్‌రెడ్డిని కోరగా వెంటనే కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రి సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథం, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.ఆంజనేయులు, పరిగి, దోమ జడ్పీటీసీలు ఎస్పీ పద్మమ్మ, సరోజ, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మీర్ మహమూద్‌అలీ, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ యాదగిరి, సర్పంచ్ ఏ.విజయమాల, నార్మాక్స్ డైరెక్టర్ బీ.ప్రవీణ్‌కుమార్ రెడ్డి, దోమ ఎంపీపీ వెంకటయ్య, ఎంపీటీసీ సంధ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిగి రూరల్

చెరువుల పునరుద్ధరణతో రైతులకు మేలు చేకూరుతుందని రవాణా శాఖ మంత్రి డాక్టర్ పీ.మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మిట్టకోడూర్ గ్రామంలోని పెద్ద చెరువులో 32 లక్షల వ్యయంతో చేపడుతున్న మిషన్ కాకతీయ పనులకు శనివారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా చెరువులలో నీటి నిలువ సామర్థ్యం పెరగడంతో పాటు కట్టల పటిష్టత, ఇతర పనులు చేయడం వల్ల మరో రెండు దశాబ్ధాల పాటు చెరువులు చక్కగా పంటల సాగుకు నీరు అందించనున్నాయని అన్నారు. తద్వారా వ్యవసాయం పండుగగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీరు అందుతుందని, భూగర్భజలాలు వృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. పెద్ద చెరువు పునరుద్ధరణ పనులకు 32 లక్షల రూపాయల నిధులు సరిపోవని అధనంగా నిధులు మంజూరు చేయాలని రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన మంత్రి చెరువు పునరుద్ధరణకు ఎన్ని నిధులు అవసరమో తనకు నివేధిక పంపించాలని ఇరిగేషన్ డీఈఈ చంద్రశేఖర్‌రావును మంత్రి ఆదేశించారు. ఇరిగేషన్ నివేధిక ఆధారంగా నిధుల మంజూరుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, కలెక్టర్ ఓమర్ జలీల్, టీఆర్‌ఎస్ నాయకులు మహేశ్‌రెడ్డి, జడ్పిటీసీ పద్మమ్మ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పీ. మాణిక్యం, వైస్ ఎంపీపీ రవిసాగర్, సర్పంచ్ జగదీశ్వర్, టీఆర్‌ఎస్ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతన్న మహేశ్‌రెడ్డి

అనంతగిరిలో ఉల్లాసంగా పర్యాటకులు



అనంతగిరి పద్మనాభుడి దర్శనానికి వస్తున్న భకులు



అడవి అందాలను తిలకిస్తున్న పర్యాటకులు

వికారాబాద్ టౌన్ : వికారాబాద్ పట్టణానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న అనంతగిరికి రోజు రోజుకు పర్యాటకులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. శనివారం వీకెండ్ కావడంతో ఆయా ప్రాంతాల నుండి పర్యాటకులు, భక్తులు పెద్ద సంఖ్యలో అనంతగిరికి తరలివచ్చి సరదాగా గడిపారు. ఉదయం 10 గంటల నుంచే పర్యాటకులు,భక్తులు అనంతగిరికి బారులు తీరారు. ఇక్కడికి వచ్చిన భక్తులు ముందుగా స్వామి వారిని దర్శించుకున్నారు. మహిళా భక్తులు ధనుర్మాస దీపాలను వెలిగించి స్వామి వారిని స్మరించుకుంటే పాపాలు తొలగిపోయి సప్త సంపన్నులుగా మోక్షం ఫలిస్తుందని భక్తుల నమ్మకం. ఇందులో భాగంగా పలువురు మహిళా భక్తులు ఉసిరి చెట్టు చుట్టూ దీపాలు వెలిగించి ప్రదక్షిణలు చేసి మనస్సులో కోరికలను కోరుకున్నారు. అనంతగిరి ఆలయ ఆవరణలో ఉన్న ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహిస్తే మోక్ష ఫలంతో పాటు పుణ్యం వరిస్తుందని మహిళా భక్తులు పలువురు చెబుతున్నారు. సంతాన లేమి వారికి సంతానం కల్గుతుందని భక్తుల నమ్మకం. అనంత పద్మనాభ స్వామి వారిని నమ్ముకున్న వారికి పుణ్యం కలుగుతుందన్నారు. కోరిన కోరికలు నెరవేర్చు దేవుడు శ్రీఅనంత పద్మ నాభుడు అని అన్నారు. అనంతగిరికి వచ్చిన వందల మంది భక్తులు అనంతగిరి ఆలయ పరిసరాల్లో, అటవీ ప్రాంతంలో సేద తీరారు. ఇలాంటి వాతావారణం తమ ప్రాంతంలో ఎక్కడా దొరకదని, పలువురు పర్యాటకలు చర్చించుకుంటున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటవీ ప్రాంతంలో గడిపిన పర్యాటకులు సాయంత్రానికి తమ గమ్యస్థానాలకు తిరుగు ముఖం పట్టారు.

గోదాదేవి కల్యాణ మహోత్సవంలో పాల్గొనండి



ఆలయ ప్రాంగణంలో గీతాపారాయణం చేస్తున్న ధరూరి శ్రీనివాసాచార్యులు,భక్తులు



భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందిస్తున్న పూజారి

కొడంగల్, నమస్తే తెలంగాణ : శ్రీ మహాలక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ధనుర్మాస విశిష్ట పూజల్లో భాగంగా గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం ఆలయ విశిష్ఠతగా ఆలయ అర్చకులు ఉ.ప.వే ధరూరి శ్రీనివాసాచార్యులు తెలిపారు. శనివారం శ్రీవారి వారం కలిసి రావడంతో ధనుర్మాస పూజా మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామికి ప్రసాద కైంకర్యాలను సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఉదయం తిరుప్పావై పారాయణంతో స్వామిని మేల్కొలిపి, అభిశేకం, అర్చన వంటి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శనివారం స్వామి వారం కావడంతో స్వామివారికి మొత్తం 65 మంది ప్రసాద కైంకర్యాన్ని చేయించి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా గీతాపారాయణం చేసిన అనంతరం ధనుర్మాస పూజా మహోత్సవం విశిష్ఠతను భక్తులకు వివరించారు. 30 రోజులు గోదాదేవి స్వామిని భక్తి శ్రద్ధలతో కొలిచి స్వామిని పరిణమయం ఆడిందని పురాణ గాధ ఉందని, ఇందులో భాగంగానే మకర సంక్రాంతి పర్వదినాన ఆలయంలో గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని చేస్తున్నట్లు తెలిపారు. గోదాదేవి కల్యాణ మహోత్సవంలో భక్తులు కూడా పాల్గొనే అవకాశం ఉందని, ఏడాదిలో ఒక రోజు మాత్రమే అమ్మవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించే అవకాశం లభిస్తుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆలయంలో కొనసాగుతున్న ధనుర్మాస పూజామహోత్సవాలు మరో వారం రోజుల్లో ముగుస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పాల్గొన్న భక్తులకు స్వామి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

దివ్యాంగుల బస్‌పాస్‌ల కోసం దరఖాస్తుల స్వీకరణ



బస్‌పాస్‌ల కోసం దరఖాస్తులు తీసుకుంటున్న అధికారులు

బొంరాస్‌పేట : వికలాంగుల కోసం ఆర్టీసీ అందజేసే రాయితీ బస్‌పాస్‌ల కోసం పరిగి ఆర్టీసీ డిపో అధికారి ప్రతాప్‌రెడ్డి శనివారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించారు. బస్‌పాస్‌ల కోసం వికలాంగులు పరిగికి వచ్చి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మండలాల్లోనే శిబిరాలు ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులు తీసుకుని పాస్‌లు ఇస్తున్నామని ఆయన తెలిపారు. వివిధ రకాల వైకల్యం ఉన్నవారికి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయడానికి సంస్థ 50 శాతం రాయితీపై బస్‌పాస్‌లను అందజేస్తుందని, వందశాతం వైకల్యం ఉన్న వారికి సహాయకుడికి కూడా రాయితీ పాస్ సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. దరఖాస్తులను తీసుకున్న వారం రోజుల తరువాత పాస్‌లు అందజేస్తామని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి 61 మంది వికలాంగులు బస్‌పాస్‌ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ విజయకుమార్, నైబర్‌హుడ్ సీసీ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఔషధ మొక్కల పెంపకం



ఔషధ మొక్కలు నాటుతున్న వైద్యాధికారి రవీంద్రయాదవ్

బొంరాస్‌పేట : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శనివారం మండల వైద్యాధికారి రవీంద్ర యాదవ్ పలు రకాల ఔషధ మొక్కలను నాటారు. దవాఖాన ఆవరణలో ఇప్పటికే హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నామని, మొక్కలు పెరగడంతో పచ్చదనం పరుచుకుని పీహెచ్‌సీలో ఆహ్లాదకర వాతావరణం నెలకొందని ఆయన తెలిపారు. ఔషధ మొక్కల వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని వాటిని కూడా సంరక్షిస్తామని ఆయన తెలిపారు.

నాటిన మొక్కలకు రోజూ నీళ్లు పోసి ఎండిపోకుండా చూడాలని సిబ్బందికి రవీంద్ర యాదవ్ సూచించారు. కార్యక్రమంలో వైద్యులు కొండల్, సీహెచ్‌ఓ భాస్కరాచారి, ల్యాబ్ టెక్నీషియన్ మునికుమార్, ఆయుష్ సిబ్బంది సుదర్శన్ పాల్గొన్నారు.

విజ్ఞానయాత్రకు తరలిన విద్యార్థులు



గోల్కొండ కోటలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట : మండలంలోని రేగడిమైలారం ఉన్నత పాఠశాలకు చెందిన వంద మంది విద్యార్థులు శనివారం విజ్ఞాన యాత్ర కోసం హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. రాజధానిలోని గోల్కొండ కోట, నెహ్రూ జంతు ప్రదర్శనశాల, బిర్లామందిర్, ట్యాంక్‌బండ్, చార్మినార్ వంటి చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. ఆయా ప్రాంతాల ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులతో పాటు హెచ్‌ఎం వెంకటేశ్, ఉపాధ్యాయులు మల్లికార్జున్, వెంకటయ్య, అనితాబాయి తదితరులు వెళ్లారు.

నేడు దౌల్తాబాద్,బొంరాస్‌పేటలో ఎమ్మెల్సీల పర్యటన

బొంరాస్‌పేట : మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఎమ్మెల్సీలు నరేందర్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డిలు పర్యటించనున్నట్లు మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని బురాన్‌పూర్, బొంరాస్‌పేట, లగచెర్ల, ఈర్లపల్లి, తుంకిమెట్ల, దుద్యాల గ్రామాలలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్సీలు పంపిణీ చేస్తారని వారు తెలిపారు. ప్రజలు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఎమ్మెల్సీల పర్యటనను విజయవంతం చేయాలని విష్ణువర్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి కోరారు.

పాఠశాలలో బోధనపై ఎంఈవో తనిఖీ



విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

కొడంగల్, నమస్తే తెలంగాణ : మండలంలోని హస్నాబాద్ ప్రాథమిక పాఠశాలను శనివారం ఎంఈవో వెంకట్రామారెడ్డి సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులను చదివించడం, రాయడం, జీకే ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చదువు పట్ల ప్రభుత్వం అన్నింట్లా సౌకర్యాలను కల్పిస్తుందని, ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పుస్తకాలను, దుస్తులను, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం వంటి అద్భుత పథకాలను సద్వినియోగం చేసుకుని చదువుల్లో రాణించాలని సూచించారు. అదే విధంగా త్వరలో జరిగే పరీక్షలకు సన్నద్ధం కావాలని,అదే విధంగా వెనుకబడిన విద్యార్థులను చదువులో రాణించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతికుమార్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రజకుల గర్జనకు తరలిరండి

బొంరాస్‌పేట : చాకలి ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించే రజకుల గర్జన బహిరంగ సభకు మండలం నుండి రజకులు అధిక సంఖ్యలో తరలి రావాలని రజక సంఘం నాయకులు కోరారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు అంజిలయ్య, వెంకటయ్య విలేకరులతో మాట్లాడుతూ వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలోని 18 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాలలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చారని, తెలంగాణలో కూడా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో రజక సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు నర్సింహులు(తుంకిమెట్ల), పెద్ద నర్సింహులు(బొంరాస్‌పేట), చంద్రయ్య, కృష్ణయ్య, బాల్‌రాజ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న రజక సంఘం నాయకులు

విద్యావలంటీర్లకు జీతాలు చెల్లించాలి

దౌల్తాబాద్ : ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న విద్యావలంటీర్ల జీతాలు వేంటనే చెల్లించాలని విద్యావలంటీర్ల సంఘం మండల అధ్యక్షులు రమేశ్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.గత మూడు, నాల్గు నెలల నుంచి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యావలంటీర్లకు జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

దౌల్తాబాద్ : ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి కృషితోనే కొడంగల్ అభివృద్ధి జరుగుతుందని టీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షులు బీములు, మైనార్టీ నాయకులు మోయినోద్దీన్, ఎంపీటీసీ కృష్ణయ్య, మాటూరు ఎంపీటీసీ జయమ్మ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.నియోజవర్గంలోని మూడు మండలాలు వికారాబాద్ జిల్లాలో విలీనం అనంతరం అభివృద్ధిపై ఎమ్మెల్సీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని తెలిపారు.నిత్యం నియోజకవర్గంలోని కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట, కోస్గి మండలాల్లోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, పలు గ్రామాల్లో అభివృద్ధికి కావాల్సిన నిధులు, అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడం ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు నరేందర్‌రెడ్డి, మంత్రి మహేందర్‌రెడ్డి కృషితోనే జరుగుతున్నాయన్నారు.ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాల్లో టీఆర్‌ఎస్ నాయకులు కలిసికట్టుగా పని చేస్తున్నారన్నారు.రానున్న రోజుల్లో టీఆర్‌ఎస్‌కు కంచుకోటగా కొడంగల్ మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

బొంరాస్‌పేట : మండలంలోని చెట్టుపల్లితండా కేజీబీవీలో శనివారం విద్యార్థినులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్‌గా సీత, డీఈఓగా అనూష, జీసీడీఓగా శిరీష, ఎంఈఓగా గంగ, ఎస్‌ఓగా స్వాతి మరికొందరు విద్యార్థినులు ఉపాధ్యాయులుగా మారి తమతోటి బాలికలకు పాఠాలు బోధించారు. విద్యార్థినులే ఉపాధ్యాయలుగా వ్యవహరించి ఒక రోజు పాఠశాలను నిర్వహించారు. ఉపాధ్యాయులుగా చక్కగా పాఠాలు బోధించిన స్వరూపకు మొదటి, నిఖితకు ద్వితీయ బహుమతిని పాఠశాల ఎస్‌ఓ రాధిక అందజేశారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థినులను ఎస్‌ఓ రాధిక, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులతో ఎస్‌ఓ రాధిక,ఉపాధ్యాయులు

పరిగి

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా ఆంజనేయులు



పరిగి, నమస్తే తెలంగాణ : భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా ఆంజనేయులు నియమితులయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆంజనేయులును జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు నియమించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాదరావుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామన్నారు.

ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

పరిగి రూరల్ : మండల పరిధిలోని మిట్టకోడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారంటూ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పి.మాణిక్యం హరీశ్వర్‌రెడ్డి నివాసంలో మంత్రి మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. శనివారం ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి విన్నవించారు. దీనికి స్పందించిన మంత్రి ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంపై ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

అర్హులకు చెక్కుల పంపిణీ

పూడూరు : ప్రభుత్వం నిరు పేదలకు చేయూతనందిస్తుందని సర్పంచ్ మల్లమ్మ పేర్కొన్నారు. శనివారం కంకల్‌లో పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ్యలక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల నిరు పేదలకు చేయూతనందిస్తుందని అన్నారు. నిరుపేద మహిళలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద పెండ్లిళ్లకు డబ్బుల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గ్రామానికి చెందిన ఎం.బుచ్చమ్మ, పి.లిఖిత, పి.మంజులలకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం, మండల కో అప్షన్ సభ్యుడు అన్వర్ అలీ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యార్థుల స్వచ్ఛ భారత్

పూడూరు : విద్యార్థులు చదువుతో పాటుగా పాఠశాల పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం మండల పరిధిలోని వికారాబాద్-మన్నెగూడ రోడ్డు మార్గంలో ఉన్న మోడల్ స్కూల్ విద్యార్థులు పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం అలవాటు అవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఇంటి వద్ద కూడ పరిశుభ్రత పాటించేలా వివరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ గోపాల్, విద్యార్థులు ఉన్నారు.



స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న పాఠశాల విద్యార్థులు

విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- గ్రామాల్లో మరుగుదొడ్లు, స్వచ్ఛతపై పరిశీలన
- 'స్వచ్ఛ భారత్' నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యం
- బొంరెడ్డిపల్లిలో గ్రామ కార్యదర్శికి, ఉపాధి హామీ ఎఫ్‌ఏకు మెమో జారీ
- మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశం
- ఎంపీడీవో తారిక్ అన్వర్

కులకచర్ల: విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తారిక్ అన్వర్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రాంనగర్, బొంరెడ్డిపల్లి, రాంనగర్, బండవెల్కిచర్ల గ్రామ పంచాయతీల్లోని మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడంతో నిర్లక్ష్యాన్ని వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో స్వచ్ఛతా కార్యక్రమాన్ని సక్రమంగా ఉంచే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంపై అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటు గ్రామాల్లో స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. గ్రామాల వాతావరణం సక్రమంగా లేకపోవడంతో వివిధ రకాల వ్యాధులు ప్రభలే ప్రమాదముందన్నారు. మురుగునీటి కాల్వలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కల్పించే విధంగా ఉంటే అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. బొంరెడ్డిపల్లిలో మరుగుదొడ్ల నిర్మాణాలు సక్రమంగా కొనసాగకపోవడంపై పంచాయతీ కార్యదర్శికి, ఉపాధి హామీ ఎఫ్‌ఏకు మెమో జారీ చేశారు. మూడు రోజుల్లో తమకు సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను గ్రామాల పర్యటనలు చేసి గుర్తించారు. అనంతరం రాంనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నరేశ్, సిద్దు, బండవెల్కిచర్ల సర్పంచ్ రామలింగం పాల్గొన్నారు.



మరుగుదొడ్ల నిర్మాణాల వివరాలను తెలుసుకుంటున్న ఎంపీడీవో

బస్సును కొనసాగించాలి



ఆర్టీసీ ఆర్ఎం యాదగిరికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కులకచర్ల: మండల కేంద్రం నుంచి మరికల్ మీదుగా మహబూబ్‌నగర్‌కు బస్‌ను కొనసాగించాలని మండల టీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఆర్టీసీ ఆర్ఎం యాదగిరిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిగి నుంచి కులకచర్ల, మరికల్ మీదుగా మహబూబ్‌నగర్‌కు బస్సును కొనసాగించాలని అన్నారు. గతంలో మరికల్ మీదుగా మహబూబ్‌నగర్‌కు బస్సును నడిపేవారన్నారు. కులకచర్లలో ఉన్న బస్‌స్టాండు దగ్గర షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు నాగరాజు, రాజప్ప, మాలెకృష్ణగౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రహ్లాద్‌రావు

వికారాబాద్ టౌన్: విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలని సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రహ్లాద్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాలలో పదోవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ప్రయోజకులు కావాలన్నారు. విద్యార్థులు గురువులు బోధించిన పాఠాలను శ్రద్ధగా నేర్చుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యంతో ముందుకు నడుచుకోవాలని ఆయన తెలిపారు. సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు ఆటలు, పాటలుపై స్టెప్పులు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణంలో సంచుల పంపిణీ

వికారాబాద్ టౌన్ : స్వామి వివేకానంద జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శనివారం వికారాబాద్ లో ధన్నారం స్వామి వివేకానంద గురుకుల పాఠశాల విద్యార్థులు పట్టణంలోని వ్యాపారుల సంచులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ, కరస్పాండెండ్ ఉజ్వలరాజ్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద ఇచ్చిన స్ఫూర్తిని విద్యార్థుల జీవితాల్లో ఆచరణలో పెట్టి వాటి సాధన ద్వారా గొప్ప వ్యక్తిత్వాలుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమన్నారు. విద్యార్థుల్లో సేవా భావం కార్యదక్షిత పెంచుటకు స్వామి వివికనంద జన్మదిన వేడుకల సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాలు జరుపుతున్నామన్నారు. అందులో భాగంగానే నేడు పట్టణంలో చిరువ్యాపారులకు, సంచులను బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ప్లాస్టిక్‌ను ఎవరు వాడకూడదని, ఉద్యేశంతో సంచులను అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో ప్లాస్టిక్ వాడొద్దని పాఠశాల విద్యార్థులు నాటికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విలీన గ్రామాలను

మండలంలోనే కొనసాగించాలి



మరికల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

కులకచర్ల: మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట్ మండలంలో కలిపిన మండలానికి చెందిన గ్రామాలు మరికల్, కన్మన్‌కల్వ, కొత్తపల్లి, మల్కాపూర్ గ్రామాలను తిరిగి కులకచర్లలోనే చేర్చాలని మరికల్‌లో 20వ రోజు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కులకచర్లలో ఉన్న తమ గ్రామాలను ఇతర జిల్లాలో విలీనం చేయడం ద్వారా తమ గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేక పోతున్నాయన్నారు. తమ గ్రామాలకు సంబంధించిన అభివృద్ధికి కుంటుబడిందని తెలిపారు. దీనికి గాను ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విలీన గ్రామాలను తిరిగి మండలంలో కలిపే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో చిన్న కుర్వవెంకటయ్యా, వెంకట్, రామ్మోహన్‌శర్మ, చాకల్‌పల్లి చెన్నయ్యా, జహంగీర్, కృష్ణయ్యా, శ్రీను, కొత్తపల్లిరాములు, సుధాకర్‌గౌడ్, కృష్ణచారి పాల్గొన్నారు.

పదిపై ప్రత్యేక దృష్టి



మోత్కూర్ పాఠశాలను సందర్శించిన జిల్లా పర్యవేక్షణ అధికారులు

దోమ : పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తిర్ణులు అయ్యే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా పర్యవేక్షణ అధికారులు హరిశ్చందర్, లాల్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని పలు జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించారు. పదవ తరగతిలో విద్యార్థులు అన్ని పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా అధ్యాపకులు కృషి చేయాల్సిన అవసరం ఉందని, అందుకు సంబంధించి పాఠశాలల వారీగా పూర్తి చేసిన పాఠ్యాంశాలపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులను దత్తత తీసుకొని సబ్జెక్టుల్లో మేటిగా మార్కులు సాధించే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమగ్ర ముల్యాంకన వివరాల నమోదుపై కూడా ఆరా తీశారు. ఎస్ఎఐ పరీక్ష పత్రాల పరిశీలన త్రీ ఆర్స్ పై విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ కలిగేటట్లు మండల విద్యాధికారి తన ప్రసంగంలో వివరించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తూ బడి తోటను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి

పూడూరు : గ్రామాభివృద్ధి అందరూ సహకరించాలని సర్పంచ్ అనిత పేర్కొన్నారు. శనివారం మీర్జాపూర్‌లో 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.4లక్షతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలో పలు వార్డుల్లో ఆరు నెలల క్రితం మురుగు కల్వల నిర్మాణం చేసినట్లు అన్నారు. మంచి నీటి సమస్య లేకుండా వన్‌హెచ్‌పీ మోటర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎన్ఆర్ఈజీ ద్వారా కూడా గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరిపినట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల సౌకర్యం కోసం మరుగుదొడ్ల నిర్మాణాలు జరిగేలా కృషి చేశామన్నారు. యువకులు కూడా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలను మాజీ ఎమ్మెల్యే హరిశ్వీర్‌రెడ్డి సహకారంతో అర్హులైన వారికి అందేలా నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, కృష్ణాలీల, సుధాకర్, సత్యయ్యా, ఎం.నర్సింహులు, పి.రాజు, బి.సురేందర్, రిషికేశ్, మనోహర్, నీరటి నర్సింహులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కులకచర్ల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను అధికారులు, సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల టీజీయూఎస్ అధ్యక్షుడు సూర్యనాయక్, కార్యదర్శి శివాజీ మాట్లడుతూ గిరిజన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు టీజీయూఎస్ కృషిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో తారిక్ అన్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ కృష్ణగౌడ్, ప్రధానోపాధ్యాయులు, టీజీయూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభునాయక్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్యానాయక్, ఏజీబీవీ ఎస్‌వో దేవి, సంఘం కార్యవర్గ సభ్యులు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
4.25, 7.15, 10.30 PM

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
1.,15, 4.15, 7.20 PM

PVR పివిఆర్ - బంజారాహిల్స్
10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
10.45, 11.50, 7.35, 10.40PM

PVR పివిఆర్ -పంజాగుట్ట
10.35, 4.25, 7.45, 10.50PM

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
1.30, 7.45, 10.45 PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
10.00, 4.15, 10.30 PM

Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి
1.25, 7.25, 10.10PM

TIVOLI టివోలి - సికింద్రాబాద్
4.00PM, 7.30 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
1.50, 7.30, 10.20 PM

ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
10.30, 4.40, 7.20, 10.30PM

Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
10.15, 1.15, 7.10, 10.10 PM

Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
10.15, 1.15, 7.15, 10.15PM

ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
11.15, 6.15PM

Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
10.00, 1.00, 9.30 PM

ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
10.40, 1.40, 7.20, 10.30 PM

MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
1.,15, 8.00, 10.45

ASIAN రాధిక - కాప్రా
10.30, 1.40, 7.20, 10.30 PM

ASIAN M CUBE - అత్తాపూర్
10.40, 4.50, 7.20 PM

T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
11.00, 2.00, 6.00, 9.00

ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
11.15PM, 6.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
1.25, 7.05, 10.15PM

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
1.20, 4.20, 7.15, 10.10

ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్
11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి
11.30, 2.30, 6.30, 9.30

మెగా - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.15, 6.15, 9.15

శ్రీరాములు - మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
11.15, 2.15, 6.15, 9.15

SVR'S శివశక్తి - కాప్రా
11.00, 2.00, 6.00, 9.00

భుజంగ - జీడిమెట్ల
11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ
11.15, 2.15, 6.15, 9.15

శ్రీలత - ఆర్.సి.పురం
11.15, 2.15, 6.15, 9.15

శ్రీకృష్ణ - ఉప్పల్
11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మీ కళామందిర్ -అల్వాల్
11.30, 2.30, 6.30, 9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
11.00, 2.00, 6.00, 9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
11.00, 2.00, 6.00, 9.00

శ్రీ ప్రేమ- తుక్కుగూడ
11.00, 2.00, 6.00, 9.00

సుష్మ - వనస్థలిపురం
11.15, 2.15, 6.15, 9.15

గెలాక్సీ - టోలిచౌకి
11.00, 2.00, 6.00, 9.00

సాయిరంగ - మియాపూర్
11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం
11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం
11.00, 2.00, 6.00, 9.00

శ్రీదేవి- చిలకలగూడ
11.30, 2.30, 6.30, 9.30

ASIAN స్వప్న 70 - కాటేదాన్
11.15, 9.00PM

SV సినీపార్క్- పటాన్‌చెరు
11.00, 2.00, 6.00, 9.00

వెంకటేశ్వర - మేడ్చల్
11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్
11.00, 2.00, 6.00, 9.00

సూపర్- బాలాపూర్
11.00, 2.00, 6.00, 9.00

కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి
11.00, 2.00, 6.00, 9.00

విమల్- బాలానగర్
11.00, 2.00, 6.00, 9.00

అంబ- మెహదీపట్నం
11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్

శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

సంక్రాంతి శుభాకాంక్షలతో...
ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక- కాప్రా
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
ASIAN M CUBE - అత్తాపూర్
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన



శివరాంనగర్‌కాలనీలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

వికారాబాద్ టౌన్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పట్టణంలోని 10, 23 వార్డుల ప్రజలకు స్వచ్ఛ సర్వేక్షన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు ప్రజలకు శనివారం అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు స్వరూప, మధులు మాట్లాడుతూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలకు ఆరోగ్యంగ ఉంటారని వారు పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది వార్డుల్లోకి వచ్చిన సమయంలో ప్రజలు తడి, చెత్త పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. లేదంటే చెత్తను ఒక చోట పారవేసినపుడు అందులోంచి క్రిమికీటకాలు వెలువడి ప్రజలకు రోగాల బారిన పడే అవకాశం ఉంటుందన్నారు. తమ ఇండ్ల ముందు ఉన్న మురుగు కాల్వలను ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాలనీల్లో చెత్త చెదారాన్ని కూడ ఎప్పటికపుడు తోలగించుకోవాలన్నారు. అలాంటపుడు ప్రజలకు ఎలాంటి రోగాలు రాకుండ ఆరోగ్యంగా ఉండగలుగుతారని వారు అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించి అన్ని వార్డులో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. మున్సిపల్ అధికారుల సలహాలు సూచనలు ప్రజలు పాటించి వార్డు పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు నవీన్, మున్సిపల్ సిబ్బంది శ్రీనివాస్, చెన్నయ్య, వినోద్, మోహన్, ఏసు తదితరులు ఉన్నారు.

సేంద్రియ సాగును

జిల్లా అంతటా విస్తరించాలి

- అంతరించిపోతున్న సంప్రదాయ పంటల పునరుద్ధరణకు రోటరీ క్లబ్ కృషి అభినందనీయం
- రైతులకు అవగాహన కల్పించి ఆర్గానిక్ సాగు వైపు మరింతగా ప్రోత్సహించాలి
- రోటరీ క్లబ్‌తో భారత విత్తనాభివృద్ధి సంస్థ తోడ్పాటు ప్రశంసనీయం
- నూనె తయారీ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తా
- కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్

ధారూరు : అంతరించిపోతున్న సంప్రదాయ పంటల పునరుద్ధరణకు రోటరీ క్లబ్, భారత విత్తనాభివృద్ధి సంస్థతో కలిసి కృషి చేయడం అభినందనీయమని కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్ అన్నారు. కస్టమ్స్ డీఎస్పీ గంగాధర్ తోటలో శనివారం నిర్వహించిన గ్రామోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాను జిల్లా పరిపాలనా బాధ్యతలను తీసుకున్నాక మొదటి సారి ఇలాంటి కార్యక్రమానికి హాజరు కావడం గర్వంగా ఉందన్నారు. దేశానికి వెన్నుముక రైతేనని, రైతులకు అవగాహన కల్పించి సంప్రదాయ పంటల సాగుకు కృషి చేయడం, నాలుగు గ్రామాల రైతులు ఈ పంటలను సాగు చేయడం రైతుల అభివృద్ధికి శుభసూచకమన్నారు. ఆర్గానిక్ పంటల సాగును ఈ నాలుగు గ్రామాలకే గాకుండా జిల్లా మొత్తం విస్తరించేలా చర్యలు తీసుకోవాలని, రోటరీ క్లబ్ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల పరిధిలోని గోధుమగూడ గ్రామాన్ని మొదటగా దత్తత తీసుకుని విజయవంతం చేసి, వచ్చే ఏడాదితో పాటు జైదుపల్లి, తరిగోపుల, సర్పన్‌పల్లి గ్రామాలను దత్తత తీసుకుని ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం హర్షణీయమన్నారు. భారత విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అంతరించి పోతున్న సంప్రదాయ పంటల సాగుకు రోటరీ క్లబ్‌తో కలిసి పని చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నిత్యం రైతులు భోజనానికి వినియోగించే పంటల సాగులో ఎక్కువ మోతాదులో రసాయన పద్ధతులను అవలంభించడం ద్వారా ఆహార ధాన్యాలన్నీ హానికరంగా మారాయన్నారు. సేంద్రియ ఎరువులు, మందులను మాత్రమే వినియోగించి రైతు లు పంటలను సాగు చేసేలా చేయాలన్న రోటరీ క్లబ్ సంకల్పంతో మేమంతా భాగస్వాములమై పని చేస్తున్నామన్నారు. గోధుమగూడలో గతేడాది సంప్రదాయ వరి, ప్రొద్దు తిరుగుడు, తెల్ల కుసుమ, మంచి నువ్వులు, గడ్డి నువ్వులు, ఆముదం, వేరుశనగ పంటల సాగును చేపట్టామని, ఆ గ్రామ రైతులు సైతం మేము చెప్పిన సూచనలను తూచ తప్పకుండా పాటించి విజయం సాధించారన్నారు. ఆ గ్రామ రైతులు పండించిన ధాన్యాన్ని ఇతర గ్రామాల రైతులకు విత్తనంగా సరఫరా చేస్తామన్నారు. గ్రామంలో రైతు సంఘాలను నెలకొల్పి సంప్రదాయ పంటల సాగును చేపట్టామని తెలిపారు. సంప్రదాయ పంటల సాగును గోధుమగూడతో పాటు జైదుపల్లి, తరిగోపుల, సర్పన్‌పల్లి, రాంపూర్‌తండా, గట్టెపల్లి, మైలారం గ్రామాల్లో చేపట్టుటకు ప్రణాళికను రూపొందించామన్నారు. కలెక్టర్ సూచించిన మేరకు జిల్లా అంతటా ఇలాంటి కార్యక్రమాలను విస్తరించుటకు కృషి చేస్తామన్నారు. గ్రామోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల యువకులకు క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. సంప్రదాయ పంటలతోనే వంటకాలను వండి గ్రామోత్సవ కార్యక్రమానికి హాజరైన రైతులకు భోజనం వడ్డించారు. సంప్రదాయ పద్ధతిలో పండించిన పంటలో ఉండే పోషకాదార్థాలను వివరించుటకు ఏర్పాటు చేసిన ప్రదర్శనను కలెక్టర్ తిలకించి అభినందించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ జిల్లా కో ఆర్డినేటర్ అబ్రహాం, జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, వికారాబాద్ ఏడీఏ దివ్యజ్యోతి, ప్రాంతీయ పరిశోధనా కేంద్రం హెచ్‌వోడి సుధారాణి, భారత విత్తనాభివృద్ధి సంస్థ శాస్త్రవేత్తలు రవికుమార్, విజయలక్ష్మి, సంజీవని ఆర్గానిక్ శాస్త్రవేత్త చౌదరి తారాసింగ్, తాండూరు పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త సతీష్, గ్రామీణ్ వాల్ డైరెక్టర్ సీతారాం, సర్పంచ్‌లు, మాజీ ఎంపీపీ నర్సింహ్మారెడ్డి, ఉప సర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి, ఎంపీడీవో సబిత, పంచాయతీ కార్యదర్శులు, రోటరీక్లబ్, గ్రామీణ్‌వాల్ సంస్థల సభ్యులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ ఉమర్ జలీల్


భారత విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న కలెక్టర్


సమావేశానికి హాజరైన అధికారులు, ఆయా గ్రామాల రైతులు


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న మహేందర్‌రెడ్డి

పేదలకు ప్రభుత్వం చేయూత

- రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

తాండూరు రూరల్ : పేదలకు ప్రభుత్వం చేయూతనందిస్తుందని రవాణా శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలోని ఠాగూర్ హాల్‌లో పెద్దేముల్, బషీరాబాద్ మండలాలకు చెందిన 78 మంది లబ్ధిదారులకు కల్యాణ్యలక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద రూ.52లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 18 ఏండ్లు నిండి వివాహం చేసుకునే నిరుపేద మహిళలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద పెండ్లిళ్లకు డబ్బుల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇవేగాకుండా ఒంటరి మహిళలకు, వృద్ధులకు, దివ్యాంగులకు పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. పేదలకు డబుల్ బెడ్రూం, దళితులకు మూడెకరాల పొలం పంపిణీ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులకు జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 24 గంటల పాటు కరెంట్ సరఫరా చేసిన ఘనత సీఎంకే దక్కుతోందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా ఎక్కడైనా పెండింగ్ ఉంటే ఆ పనులు కూడా చేపడతామన్నారు. ఆర్డీవో వేణుమాధవరావు మాట్లాడుతూ పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంలో ప్రభుత్వం లబ్ధిదారులకు చేయూతను అందిస్తుందని తెలిపారు. లబ్ధిదారులకు అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, పెద్దేముల్, బషీరాబాద్ మండలాలకు చెందిన రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన లబ్ధిదారులు